www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 8 | వెల రూ.5.00

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar
హైదరాబాద్ | సంపుటి : 02 సంచిక : 234 | శనివారం | 8 ఫిబ్రవరి, 2025

## కీలక వడ్డీరేట్లపై ఆర్‌బిఐ సంచలన నిర్ణయం



- చాలాకాలం తరవాత రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు
- ద్రవ్య పరపతి విధాన కమిటీ కీలక నిర్ణయం
- ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి

2లో

ముంబై, ఫిబ్రవరి 7 : విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ ఎట్టకేలకు సవరించింది. రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగొచ్చింది. వడ్డీ రేట్లను సవరించడం రెండేళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం.

# మంత్రివర్గ విస్తరణ అధిష్టానం అభీష్టమే

### పార్టీ ఎప్పుడు ఏది చేయాలో అధిష్టానం నిర్ణయిస్తుంది

**ప్రతిపక్ష నేతల కేసుల విషయంలో చట్ట ప్రకారమే ముందుకు**

**నాకు, రాహుల్‌గాంధీకి గ్యాప్‌లేదు**

**ఢిల్లీ మీడియా చిట్‌చాట్‌లో రేవంత్**



ఇక్కడ తన ప్రమేయం ఏదీ ఉండదన్న సిఎం రేవంత్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ విస్తరణ ఎప్పుడు ఉండాలి.. కొత్త మంత్రులుగా ఎవరు ప్రమాణం చేస్తారు అనేది హైకమాండ్ డిసైడ్ చేస్తుందని.. ఇందులో నా జోక్యం ఏమీ లేదని స్పష్టం చేశారాయన. ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే విషయంలోనూ స్పందించారు. నేను ఎవర్నీ సిఫార్సు చేయలేదని వెల్లడించారు. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయటమే లక్ష్యంగా పని చేస్తున్నానని.. పార్టీలో జరిగే ప్రతి విషయం అధిష్టానానికి తెలుసు అన్నారు. ఇప్పటి వరకు రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోరలేదని వివరణ ఇచ్చారు. రాహుల్ గాంధీతో తన అనుబంధం ఏంటో తెలియని వాళ్లే.. ఏదేదో మాట్లాడుతున్నారని వివరించారాయన. పని చేసుకుంటూ పోవటమే నాకు తెలుసు అని.. ప్రతి విషయానికి వివరణ ఇచ్చుకుంటూ వెళ్లను అంటూ స్పందించారాయన. తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాను రాహుల్ ఇంటర్వ్యూ కోరలేదని కూడా అన్నారు. అయితే పిసిసి కూర్పు ఓ కొలిక్కి వచ్చినట్లేనని అన్నారు.

మిగతా 2 లో

## సమస్యలపై నేరుగా నా వద్దకే రావాలి

**ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ**

గీత దాటవద్దని.. ఏ సమస్య ఉన్నా తమ వద్దకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఢిల్లీ వెళ్లిన రేవంత్ కేబినెట్ విస్తరణ.. నామినేటెడ్ పదవులు.. పీసీసీ కార్యవర్గంపై చర్చించనున్నారు. ఇదే సమయంలో రేవంత్ కేబినెట్ లో మరో డిప్యూటీ సీఎం పదవి బీసీ వర్గాలకు ఇవ్వాలనే ప్రతిపాదన పైన ఆసక్తి కర చర్చ మొదలైంది.

02

## మళ్లీ హైడ్రా దూకుడు



శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది.

02

## ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ

02

నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు




## పీసీసీ కార్యవర్గంపై కసరత్తు

02

నలుగురు వర్కింగ్ ప్రసిడెంట్లు ఉండే ఛాన్స్

## కామిస్టేబుల్!



ఫిర్యాదు చేయటానికి వస్తే లొంగదీసుకున్నాడు

మాయమాటలు చెప్పి మోసం

పలుసార్లు అత్యాచారం

02

ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన యువతిని లొంగదీసుకున్నాడు. ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అయితే ఈ దారుణానికి పాల్పడ్డ కానిస్టేబుల్ కి అంతకు ముందే వివాహం జరగడం ఒక ట్విస్ట్ అయితే.. చివరికి తన భార్యతో కలిసి బాధిత యువతిపై దాడి చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారుతోంది.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు పస్తులు



- నాణ్యమైన భోజనం పెట్టలేని స్థితిలో కాంగ్రెస్ సర్కార్
- ఒక్కపూట ఫొటోలకు ఫోజులివ్వడం కాదు..
- నిత్యం మధ్యాహ్న భోజనంపై దృష్టిపెట్టు..
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై కేటీఆర్ ఫైర్

3 లో



## డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు అవకాశాలు

03

- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

## వెనక్కి పంపించే జాబితాలో మరో 487 మంది

- విదేశాంగశాఖకు అమెరికా సమాచారం

4

## ఓటర్లలో జాబితాలో అవకతవకలు

- ఓటు కోసం చేసుకున్న వారికంటే జాబితాలో ఎక్కువ
- : రాహుల్‌గాంధీ

04



## ఆర్టీసీ కార్మికులక సమ్మె నోటీస్‌పై 10న చర్చలు

కార్మిక సంఘాలను ఆహ్వానించిన ఆర్టీసీ

02



## అమెరికాలో తెలుగు విద్యార్థి ఆత్మహత్య

04

నిర్మాత దిల్‌రాజ్‌తో కలసి ఆస్పత్రికి రాక



03

## ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట

ఆందోళన కలిగిస్తున్న ఫుడ్‌పాయిజన్ కేసులు

# మంత్రివర్గ విస్తరణ అధిష్టానం అభీష్టమే

మొదటి పేజీ తరువాయి

'మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానానిదే తుది నిర్ణయం. నేను ఎవరి పేరు ప్రతిపాదించట్లేదు. ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే వెళ్తాం. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలనే ఆలోచన మాకు లేదు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని కులగణన సర్వే చేశాం. కులగణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయింది. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చింది. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ప్రకటన ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ నేను కోరలేదు. రాహుల్‌తో నా అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే నాకేంటి? ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్ఠానం దృష్టిలో ఉంటాయి. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటా. వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవు అని అన్నారు.. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే నా లక్ష్యం. పని చేసుకుంటూ పోవడమే నాకు తెలుసు. ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదు. కులగణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారు. బీసీలు పెరిగిన విషయాన్ని లెక్కలతో సహా చూశాక భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లీలో అంగీకరించారని సీఎం వివరించారు.



## సమస్యలపై నేరుగా తన వద్దకే రావాలి

**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఎమ్మెల్యేల ప్రత్యేక భేటీలు సంచలనంగా మారాయి. దీంతో, తాజా పార్టీ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసారు. గీత దాటవద్దని.. ఏ సమస్య ఉన్నా తమ వద్దకు రావాలని సూచించారు. ఢిల్లీ వెళ్లిన రేవంత్ కేబినెట్ విస్తరణ.. నామినేటెడ్ పదవులు.. పీసీసీ కార్యవర్గంపై చర్చించనున్నారు. ఇదే సమయంలో రేవంత్ కేబినెట్ లో మరో డిప్యూటీ సీఎం పదవి బీసీ వర్గాలకు ఇవ్వాలనే ప్రతిపాదన పైన ఆసక్తి కర చర్చ మొదలైంది. తెలంగాణ కాంగ్రెస్‌లో కొందరు ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. దీంతో, ఎమ్మెల్యేలతో నేరుగా సమావేశం కావాలని రేవంత్ నిర్ణయించారు. అందులో ముందుగా సీఎల్పీ సమావేశం ఏర్పాటు చేసారు. తాను చెప్పదలచుకున్నది స్పష్టం చేసారు. కొందరు ఎమ్మెల్యేలు తమ వాదన వినిపించారు. ఢిల్లీ వెళ్లిన రేవంత్ పార్టీ నేత కేసీ వేణుగోపాల్ తో సమావేశమయ్యారు. పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలు.. కుల గణన నివేదిక.. తాజాగా అసెంబ్లీ తీర్మానాల గురించి పార్టీ అధి నాయకత్వానికి వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తు గురించి వివరించనున్నారు. ఇదే సమయంలో బీసీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చేలా కొత్త నిర్ణయాల దిశగా కాంగ్రెస్ నాయకత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే పీసీసీ చీఫ్ పదవి బీసీ వర్గానికి ఇవ్వగా, తాజాగా డిప్యూటీ సీఎం పదవి సైతం బీసీ వర్గాలకు ఇవ్వాలనే ప్రతిపాదన తెర మీదకు వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు సమయంలో భట్టి మాత్రమే డిప్యూటీ సీఎంగా ఉండేలా హైకమాండ్ నిర్ణయించింది. కాగా, బీసీల కేంద్రంగా రాష్ట్రంలో రాజకీయం మారుతోంది. బీజేపీ సైతం బీసీ సీఎం నినాదంతో ముందుకు వచ్చింది. బీజేపీ రాష్ట్ర కొత్త అధ్యక్షుడు సైతం బీసీకే ఇస్తారని సమాచారం. దీంతో, బీసీ వర్గానికి చెందిన వారికి డిప్యూటీ సీఎంగా డిప్యూటీతో పాటుగా అవకాశం ఇవ్వాలనే ప్రతిపాదన ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కోసం రేవంత్ హైకమాండ్ తో చర్చలు చేస్తున్నారు. ఈ క్రమంలో బీసీలకు డిప్యూటీ సీఎం పదవి పైన తుది నిర్ణయం ఏంటనేది ఆసక్తి కరంగా మారుతోంది. బీసీకి డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని నిర్ణయిస్తే ముదిరాజ్ వర్గానికి కేటాయిస్తారని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో మంత్రివర్గంలో కొత్తగా అవకాశం ఇచ్చే వారి విషయం లోనూ ఇప్పటికే ఒక స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. పీసీసీ కొత్త కార్యవర్గం సైతం దాదాపు ఖరారు అయినట్లు సమాచారం. ఇక, స్థానిక సంస్థల ఎన్నికల పైన ఈ వారంలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ సమయంలో హైకమాండ్ తో రేవంత్ చర్చలు కీలకంగా మారుతున్నాయి. ఒకటి రెండు రోజుల్లో తెలంగాణలో రాజకీయంగా ఆసక్తి కర నిర్ణయాలకు అవకాశం ఉందని పార్టీలో ప్రచారం జరుగుతోంది.

## ఫిర్యాదు చేయటానికి వస్తే లొంగదీసుకున్నాడు



**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన యువతిని మాయమాటలతో నమ్మించి ఆమెను లొంగదీసుకున్నాడు. ఈ క్రమంలోనే ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ దారుణ మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అయితే ఈ దారుణానికి పాల్పడ్డ కానిస్టేబుల్ కి అంతకు ముందే వివాహం జరగడం ఒక ట్విస్ట్ అయితే.. చివరికి తన భార్యతో కలిసి బాధిత యు-వతిపై దాడి చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారుతోంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. 31 ఏళ్లు ఉన్న బాధిత యువతి ఓ కేసులో డబ్బులు వచ్చేలా చూడాలని మేడ్చల్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చింది. అక్కడ ఉన్న సుధాకర్‌రెడ్డి అనే కానిస్టేబుల్ ఆమెతో మాటలు కలిపాడు. ఆ మహిళతో పరిచయం పెంచుకుని న్యాయం చేస్తానని హామీ ఇచ్చాడు. అనంతరం ఆమెను తన ఇంటికి రప్పించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి లోబరుచుకుని అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలోనే పెళ్లి విషయం మాట్లాడుదామని, తన అమ్మానాన్నలకు పరిచయం చేస్తానని భార్యలేని సమయంలో ఇంటికి రప్పించి అత్యాచారం చేశాడు. ప్రతిసారి ఏదో ఒకలా ఆమెకు మాయమాటలు చెప్పి తన లైంగిక వాంఛలను తీర్చుకుంటూ పలుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. చివరకు బాధితురాలు గర్భం దాల్చడంతో తన నిజస్వరూపం బయటపెట్టాడు. అప్పటికే తనకు పెళ్లి జరిగిందని అబార్షన్ చేయించుకోమని సలహా ఇచ్చాడు. అంతే కాకుండా అబార్షన్‌కు ఒత్తిడి చేసి ఆమెతో మాత్రలు బలవంతంగా టాబ్లెట్లు మింగించాడు. మరోసారి యువతి ఇంటికి వెళ్లి బలవంతంగా ఫినాయిల్ తాగించాడు. ఆ తర్వాత మరోసారి ఆమెను ఇంటికి పిలిపించుకుని దాడి చేశాడు. అంతటితో ఆగకుండా తన భార్య సింధూజ, స్నేహితుడి కళ్యాణ్ గౌడ్‌లతో కలిసి ఆమెపై దాడి చేయించాడు. చివరికి తనకు జరిగిన అన్యాయంపై బాధితురాలు ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో కానిస్టేబుల్ బాగోతం వెలుగులోకి వచ్చింది. ఇక ప్రస్తుతం సీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సుధాకర్‌రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని పోలీసుయలు వెల్లడించారు. అలానే సుధాకర్‌రెడ్డి భార్య సింధూజ, స్నేహితుడు కళ్యాణ్ గౌడ్‌లపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మె నోటీస్‌పై 10న చర్చలు

### చర్చలకు కార్మిక సంఘలాను ఆహ్వానించిన ఆర్టీసీ

**హైదరాబాద్,ఫిబ్రవరి7 :** ఫిబ్రవరి 9లేదా ఆ తర్వాత ఎప్పుడైనా సమ్మెకు దిగడానికి టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ సిద్ధమవుతోంది. హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఆపరేషన్స్ ఈడీ మునిశేఖర్‌కు జనవరి 27న సమ్మె నోటీసుతోపాటు 21 డిమాండ్ల పత్రాన్ని కార్మిక సంఘాల నేతలు అందించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించింది. ఈనెల 10న సాయంత్రం 4గంటలకు చర్చలకు రావాలని ఆర్టీసీ యాజమాన్యం, ఆర్టీసీ జేఏసీకి కార్మికశాఖ కమిషనర్ నోటీసులు జారీ చేశారు. సమస్యల పరిష్కారానికి చర్చలకు ఆహ్వానించినట్టు కార్మికశాఖ పేర్కొంది. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం. రెండు పీఆర్‌సీల అమలు. 2021 వేతన సవరణ అమలుచేస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు. కండక్టర్లు, డ్రైవర్ల ఉద్యోగభద్రతపై మార్గదర్శకత్వం. పీఎఫ్, సీసీఎస్ బకాయిల చెల్లింపు. ఆర్టీసీ ఉద్యోగులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే ఆర్టీసీకి కొనుగోలు చేసి ఇవ్వాలి. ఈ-బస్సుల పేరుతో అద్దె వాహనాలను తీసుకొస్తున్నారు. వీటిపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ప్రైవేటు వ్యక్తులకే చెందుతుంది. వీటిని ఆర్టీసీయే తీసుకుని నడపడం వల్ల సబ్సిడీ కూడా ఆర్టీసీకి వస్తుంది. ఆర్టీసీ అభివృద్ధికి బడ్జెట్‌లో 3శాతం నిధుల కేటాయించాలి. సంస్థ అప్పులను టేకోవర్ చేయాలి. మహాలక్ష్మి పథకంలో జీరో టికెట్‌కు బదులు మహిళలకు స్మార్ట్ కార్డుల పంపిణీ. రద్దీకనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలి. ఆర్టీసీలో ఖాళీలను భర్తీచేయాలి. పదేళ్లుగా ఆర్టీసీలో నియామకాలు లేకపోవడంలో ఉద్యోగులపై పనిభారం పెరిగింది. సుమారు 16వేల మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయగా.. వారి పనిని సర్వీసులో ఉన్న ఉద్యోగులే చేయాల్సి వస్తోంది. పొరుగుసేవల కింద పనిచేస్తున్న విశ్రాంత అధికారులు, సూపర్‌వైజర్లను తొలగించి పదోన్నతుల ద్వారా ఆయా పోస్టులు భర్తీ చేయాలి. కార్మికులకు 8 గంటల పనిదినాల అమలు, మహిళా కండక్టర్లకు రాత్రి 8 గంటల్లోపు విధులు ముగిసేలా చూడాలి. పీఎఫ్‌కు సంబంధించి ఉద్యోగుల నుంచి రికవరీ చేసిన సుమారు రూ.12 వేల కోట్లను యాజమాన్యం ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్‌కు పంపించలేదు. వెంటనే ఈ అంశాన్ని పరిష్కరించాలని కోరుతున్నారు.

## పెట్రోల్ బాటిల్‌తో మహిళ ఆందోళన

**హైదరాబాద్, ఫిబ్రవరి 6:** కల్యాణపురి వద్ద 20 ఏళ్లుగా ఆ మహిళ పాల కేంద్రాన్ని నడుపుతోంది. అయితే తమ షాపును జీహెచ్‌ఎంసీ అధికారులు అక్రమంగా కూల్చివేశారని ఆందోళన వ్యక్తం చేస్తోంది. పెట్రోల్ బాటిల్ పట్టుకుని జీహెచ్‌ఎంసీ వాహనాల ముందు బైఠాయించి నిరసన తెలిపింది. తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన పాల కేంద్రాన్ని కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తోంది. మరో వైపు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు.

## ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ


### నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు



**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ.. పీసీసీ కొత్త కార్యవర్గం.. నామినేటెడ్ పోస్టుల భర్తీ పైన హైకమాండ్ కసరత్తు చేస్తోంది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు.. కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో హైకమాండ్ అలర్ట్ అయింది. దీంతో, పదవుల విషయంలో కీలక నిర్ణయానికి సిద్ధమైంది. మంత్రి పదవుల ఖరారు పైన కొత్త ఫార్ములా అమలు చేస్తోంది. అందులో భాగంగా పార్టీ నేతలకు కీలక సూచనలు చేసింది. హైకమాండ్ తో చర్చలు ముఖ్యమంత్రి రేవంత్ పార్టీ ముఖ్యులతో కలిసి ఢిల్లీ వెళ్లారు. పార్టీ నేత కేసీ వేణుగోపాల్‌లో భేటీ అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను వివరించారు. కుల గణన పైన నివేదికను సమర్పించారు. కాగా, మంత్రివర్గ విస్తరణ.. పీసీసీ కార్యవర్గంతో పాటుగా నామినేటెడ్ పదవుల పైన చర్చ చేసారు. దీంతో, హైకమాండ్ తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాల పైన ఆరా తీసినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలు.. హామీల అమలు గురించి చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో మంత్రివర్గం విస్తరణ కోసం ఆశావాహులు చాలా కాలంగా నిరీక్షిస్తున్న విషయం పైన చర్చ జరిగింది. మోక్షజ్ఞ సరసన మెగా హీరోయిన్ ఖరారు? ప్రతిపాదనలు సిద్ధం పార్టీ ముఖ్య నేతలు చర్చించి.. తమకు ప్రతిపాదనలు ఇవ్వాలని కోరినట్లు పార్టీ నేతలు చెబు తున్నారు. సీఎం రేవంత్, భట్టి, ఉత్తమ్, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తో పాటుగా పార్టీ ఇంఛార్జ్ సైతం ఢిల్లీలోనే ఉన్నారు. సామాజిక - ప్రాంతీయ సమీకరణాలతో కూర్పు దిశగా కసరత్తు జరుగుతోంది. రేవంత్ రెడ్డి క్యాబినేట్ లో ముస్లిమ్ మైనారిటీ వర్గం నుంచి ఎవరు ఆమాత్యులుగా లేరు. ఈ సారి మంత్రివర్గంలో మైనారిటీ వర్గం నుంచి ఒకరికి మంత్రి పదవి దక్ ఛాన్స్ కనిపిస్తోంది. అదే విధంగా ఎస్సీ ల నుంచి మాల, మరో రెడ్డితో పాటు ఒక బీసీలకు దక్కే అవకాశాలు ఉన్నాయి. బీసీ వర్గానికి డిప్యూటీ సీఎం అంశం ప్రస్తుతం తెర మీదకు వచ్చింది. %ూశీషవతీవస దీఎ% కీలక మంత్రాంగం ఇక, పీసీసీ కార్యవర్గం కూర్పులోనూ హైకమాండ్ అభిప్రాయ సేకరణ చేస్తోంది. వర్కింగ్ ప్రెసిడెం ట్స్ నియామకంలో మైనార్టీ- ఎస్సీ- ఎస్టీ సమీకరణం పరిగణలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. నామినేటెడ్ పెండింగ్ పదవులను ఖరారు చేయాలని రేవంత్ భావిస్తున్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన తరువాత జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతో రేవంత్ సమావేశం అయ్యే అవకాశం ఉంది. ఈ నెల 15 తరువాత స్థానిక సంస్థల ఎన్నికల పైన నిర్ణయం ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. దీంతో, ఈ రోజు ఢిల్లీలో పార్టీ అధినాయకత్వంతో జరుగుతున్న మంత్రాంగం పార్టీ - కేబినెట్ లో కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉందని సమాచారం.

## కీలక వడ్డీరేట్లపై ఆర్‌బిఐ సంచలన నిర్ణయం

### వివరాలు వెల్లడించన ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా



**ముంబై, ఫిబ్రవరి 7 :** విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ ఎట్టకేలకు సవరించింది. రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగొచ్చింది. వడ్డీ రేట్లను సవరించడం రెండేళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. మే 2023 తర్వాత నుంచి కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ యథాతథంగా ఉంచుతూ వస్తోంది. దాదాపు ఐదేళ్ల తర్వాత రెపో రేటును తగ్గించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. చివరగా కొవిడ్ పరిణామాలతో 2020 మే నెలలో రెపో రేటును 40 బేసిస్ పాయింట్ల మేర ఆర్‌బీఐ తగ్గించింది. ఆ తర్వాత రష్యా- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో వడ్డీ రేట్లను పెంచే పక్రియను ప్రారంభించింది. అనంతరం 2023 మే నెల నుంచి కీలక రేట్లను స్థిరంగా ఉంచుతూ వచ్చిన కేంద్ర బ్యాంకు.. తాజాగా 25 బేసిస్ పాయింట్లను తగ్గించింది. ఈ తగ్గింపుతో గృహ, వాహన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంది. ఆర్‌బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిర్వహించిన తొలి పరపతి విధాన సమీక్ష ఇది. ఆర్‌బీఐ గవర్నర్ ప్రసంగం లోని కీలక అంశాలు ఇలావున్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసే 2024-25లో వృద్ధి రేటు 6.4శాతం ఉంటుందని కేంద్ర బ్యాంకు అంచనా వేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో వృద్ధి రేటు 6.7శాతం, రెండో త్రైమాసికంలో 7శాతం, మూడో క్వార్టర్‌లో 6.5శాతం, నాలుగో త్రైమాసికంలో 6.5శాతం ఉండొచ్చని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 4.8శాతంగా ఉండొచ్చు. ఆహార ద్రవ్యోల్బణం తగ్గొచ్చు. 2025-26లో రిటైల్ ద్రవ్యోల్బణం 4.2శాతంగా నమోదవ్వొచ్చు. కమర్షియల్ బ్యాంకుల ఆర్థిక స్థితి మెరుగ్గా ఉంది. బ్యాంకుల వద్ద సరిపడా ద్రవ్యలభ్యత ఉంది.


## పీసీసీ కార్యవర్గంపై అధిష్ఠానం కసరత్తు

### నలుగురు వర్కింగ్ ప్రసిడెంట్లు ఉండే ఛాన్స్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7 :** పీసీసీ కార్యవర్గ విస్తరణపై ఢిల్లీలో ముమ్మర కసరత్తు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఈ సారి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించనున్నారు. సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకొని ఈ నియామకాలు పూర్తి చేసేందుకు సన్నద్ధమవుతున్నట్టు సమాచారం. పీసీసీ చీఫ్ గా బీసీ వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్ కొనసాగుతున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఎస్సీ, ఎస్టీ, ఓసీ, మైనార్టీ వర్గాలకు కేటాయించనున్నారు. ఆయా వర్గాలకు చెందిన నలుగురు నేతలను వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నియమిస్తారని సమాచారం అందుతోంది. ఉపాధ్యక్షులపైనా చర్చ జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవల బీసీ కులగణన లెక్కలను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పీసీసీ కార్యవర్గంలో బీసీలకు 50 నుంచి 60 శాతం పదవులు కేటాయించనున్నట్టు ప్రకటించారు. దీంతో సారి బీసీలకు పీసీసీలో ఎక్కువగా పదవులు వచ్చే అవకాశం ఉందని సమాచారం. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులకు పలువురు రేసులో ఉన్నారు. ఎస్సీ సామాజిక వర్గం కోటాలో మాదిగ కులానికి అద్లూరి లక్ష్మణ్‌కు ఈ పదవి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే విధంగా ఓసీ కోటాలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేరు పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. మైనార్టీ వర్గం నుంచి భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజారుద్దీన్, నాంపల్లి నుంచి పోటీ చేసిన ఫిరోజ్ ఖాన్ పేర్లు పరిశీలో ఉన్నాయని సమాచారం. ఎస్టీలకు సంబంధించిన వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టు ఈసారి లంబాడా కమ్యూనిటీకి కేటాయించే చాన్స్ ఉంది. బెల్లయ్య నాయక్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

## మళ్లీ హైడ్రా దూకుడు

హైదరాబాద్, ఫిబ్రవరి 6: శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్‌ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తోన్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అలాగే కూకట్ పల్లి నిజాంపేట మెయిన్ రోడ్డులో.. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కట్టిన నిర్మాణాలను జేసీబీలతో హైడ్రా అధికారులు కూల్చివేశారు. నిజాంపేట హోలిస్టిక్ ఆస్పత్రి వెనక భాగంలో ఆర్మీ ఉద్యోగికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. ఆ స్థలం చుట్టుపక్కల వాళ్లు పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టారు. ప్రహరీగోడలు కట్టేశారు. కొన్నేళ్లుగా ఈ విషయంపై ఆర్మీ ఉద్యోగి పోరాటం చేస్తున్నా ఎలాంటి ఫలితం లేదు. ఈ క్రమంలో ఆర్మీ ఉద్యోగి ఆధారాలతో సహా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన అధికారులు.. ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని నిర్ధారించి.. గురువారం జేసీబీలతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఆర్మీ ఉద్యోగికి స్థలాన్ని అప్పగించారు.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల పస్తులు



- నాణ్యమైన భోజనం పెట్టలేని స్థితిలో కాంగ్రెస్ సర్కార్
- ఒక్కపూట ఫొటోలకు ఫోజులివ్వడం కాదు..
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, ఫిబ్రవరి 7: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించడం లేదని, పిల్లలను పస్తులు ఉంచుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారంటే, ఇక మంత్రుల నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదని ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ చిన్నపిల్లలకు భోజనం అందించడంలో సీఎంకు లేదంటూ విమర్శించారు. ఇదేనా ప్రజాపాలన అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాగా, మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం నాచారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం అందించడం లేదంటూ పలు వార్తపత్రికలు ప్రచురించాయి. ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికలకు వివాదం తలెత్తడంతో పిల్లలకు అన్నం పెద్దలేదన్న వార్తలు వెలువడ్డాయి. కొన్ని నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో విద్యార్థులకు కార్మికులు అరకొరగా భోజనం అందిస్తున్నారు. కొన్ని రోజులుగా ఆహారం నాణ్యతా లోపించడంతో వారి పస్తులు ఉంటూ తిరిగి ఇంటికి వెళ్లి భోజనం చేస్తున్నారు. పాఠశాల ప్రిన్సిపల్, మధ్యాహ్న భోజన కార్మికులకు మధ్య వివాదం నెలకొంది. దీంతో విద్యార్థులకు నిన్న భోజనం అందించలేదు. దీనిపై చిన్నారులు తమ తల్లిదండ్రులకు విషయం చెప్పగా ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న డీఈవో నేరుగా పాఠశాల వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. ప్రిన్సిపల్, వంట ఏజెన్సీ కార్మికలపై సీరియస్ అయ్యారు. దీనికి సంబంధించిన వార్తా పత్రికల క్లిపింగులను కేటీఆర్ తన ట్వీట్‌కు జత చేశారు. "పేదల గూళ్లపై బుల్డోజర్లు పంపడంలో ఉన్న ప్రేమ.. బడిపిల్లలకు బుక్కెడు బువ్వపెట్టడంలో లేదా?. అమృత్ స్కీమ్‌ను అప్పనంగా బామ్మర్దికి కట్టబెట్టడంలో ఉన్న తెలివి, బుక్కెడు బువ్వకు అలమటిస్తున్న పసిపిల్లల కడుపు నింపడంలో లేదా?. పారిశ్రామికవేత్త అదానీకి తెలంగాణ వనరులు దోచిపెట్టడంలో ఉన్న శ్రద్ధ.. ప్రభుత్వ పాఠశాలల దీనస్థితిపై లేదా?. మూసీ ప్రక్షాళన పేరుతో మూటలు కట్టి ఢిల్లీకి కట్టలు పంపడంలో ఉన్న ప్రేమ.. భవిష్యత్ భారతావని వారసులైన పసిపిల్లల ఆకలి కేకలపై లేదా?. మంత్రుల సంగతి దేవుడెరుగు, ముఖ్యమంత్రి ఇలాకాలోనే పిల్లల పస్తులు ఉంటున్నారు. మీ ఢిల్లీ బాసులు.. మీ గల్లీ దోస్తుల ఆకలి తీర్చడం కాదు రేవంత్.. ముందు మధ్యాహ్న భోజన పథకంపై దృష్టి పెట్టు. ఒక్కపూట ఫొటోలకు ఫోజులిచ్చి గప్పాలు కొట్టడం కాదు. నిత్యం గుప్పెడు అన్నం అందుతుందో లేదో సమీక్ష చేసి చూడు. ఇది ప్రజాపాలన కాదు.. ప్రజలను వేధించే పాలన" అంటూ ట్వీట్ చేశారు.

# కేటీఆర్‌కు నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీ ఆహ్వానం

### బిజినెస్ కాన్ఫరెన్స్ సదస్సులో ప్రసంగించే ఛాన్స్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు మరో అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలోని ఇల్లినాయ్‌లోని ఇవాన్ స్టన్‌లోని ప్రతిష్ఠాత్మక నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీలో ఏప్రిల్ 19వ తేదీన కెల్లాగ్ ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్-2025 జరగనుంది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించాలని కేటీఆర్‌కు కేఐబీసీ వైస్ ప్రెసిడెంట్ చెనాక్షా గోరెంట్ల లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా కేటీఆర్ పదేళ్లలో రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దిన తీరు ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు.. టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ వంటి వినూత్న ఆలోచనలతో తెలంగాణలో సరికొత్త స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందిందన్నారు. ఇది దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచిందని చెనాక్షా గోరంట్ల గుర్తు చేశారు. ప్రపంచ ఇన్నోవేషన్ హబ్‌గా హైదరాబాద్ ప్రత్యేక గుర్తింపు సాధించడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని వివరించారు. అలాగే తెలంగాణ వేదికగా భారత్‌లో పెరిగిన ఈ స్టార్టప్ ఎకో సిస్టమ్ గురించే కాకుండా.. సాంకేతిక రంగంలో వస్తున్న ఈ విప్లవాత్మక మార్పుల గురించి మరింత తెలుసుకోవాలని అమెరికాలోని బిజినెస్ స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారని ఈ లేఖలో చెనాక్షా గోరంట్ల తెలిపారు. ప్రపంచ దిగ్గజ కంపెనీలు తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టేలా వారిని కేటీఆర్ మెప్పించి ఒప్పించిన తీరు అందరికీ ఆదర్శమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ డిజిటల్ యుగంలో యువతకు హైదరాబాద్‌ను ఉపాధి అవకాశాల గనిగా తీర్చిదిద్దడం అద్భుతమని అభివర్ణించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా దశాబ్ద కాలంలో రూపొందించిన ప్రణాళికలు, సాధించిన విజయాల తాలూకూ అనుభవాలను విద్యార్థులకు వివరించాలని ఆ లేఖలో కేటీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. సుస్థిర అభివృద్ధికి ఎలా.. పునాదులు వేయాలో, పరిపాలనలో సాంకేతికతను జోడించి, మెరుపు వేగంతో ఎలా మెరుగైన ఫలితాలు సాధించాలో తమ యూనివర్సిటీ విద్యార్థులకు సూచనలు చేయాలని కోరారు.. కేవలం తమ విద్యార్థులకే కాకుండా, సదస్సుకు హాజరయ్యే యువ పారిశ్రామికవేత్తల్లో కూడా కేటీఆర్ ప్రసంగం స్ఫూర్తి నింపడం ఖాయమని చెనాక్షా గోరంట్ల ధీమా వ్యక్తం చేశారు.



# డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు అవకాశాలు

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** తెలంగాణలో డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు పలు సంస్థలు ముందు కొచ్చాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ ఏడాది కొత్తగా 500 ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సెంటిలియాన్, హెచ్‌పీ రోబోటిక్స్ సంస్థల ప్రతినిధులు శుక్రవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబును కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపన, పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి నమ్మకం కలిగించే విధంగా పారిశ్రామిక విధానాలు రూపొందిస్తు న్నామన్నారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకూ పరిశ్రమలు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

## ఐలాపూర్‌లో రంగనాథ్ పర్యటన

పటాన్‌చెరు, ఫిబ్రవరి 7: సంగారెడ్డి జిల్లా ఐలాపూర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శుక్రవారం పర్యటించారు. స్థానికంగా ఉన్న ఓ ఎ÷-లాట్ అసోసియేషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగనాథ్ అక్కడికి వెళ్లారు. తమ ప్లాట్లు కబ్జా చేస్తున్నారంటూ బాధితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఐలాపూర్‌లో పర్యటించిన హైడ్రా కమిషనర్.. బాధితుల సమస్యలు విన్నారు. ఈ క్రమంలో హైకోర్టు న్యాయవాది ముఖీం జోక్యం చేసుకోవడంతో వారిద్దరి మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. అనంతరం రంగనాథ్ స్పందిస్తూ.. 'భయభ్రాంతులకు గురి చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నట్లు ఉంది. రెండు వారాల్లో లోతుగా పరిశీలించి ఇరువర్గాలు చెప్పింది వింటాం. కోర్టు పరిధిలో ఉన్న అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటాం. అన్ని అంశాలను పరిశీలించి 2 నెలల్లో సమస్యను పరిష్కరిస్తాం' అని తెలిపారు.

# మస్తాన్ సాయి డ్రగ్స్ కేసులో రంగంలోకి నార్కోటిక్స్ పోలీసులు





**హైదరాబాద్,ఫిబ్రవరి 6:** విచ్చలవిడిగా డ్రగ్స్ వీడియోలు వైరల్‌గా మారడంతో నార్కోటిక్స్ పోలీసులు రంగంలోకి దిగారు. మస్తాన్ సాయి హార్డ్ డిస్క్‌లో డ్రగ్స్ వాడకం వీడియోలు భారీగా లభించింది. దీంతో డ్రగ్స్ తీసుకున్న వారి వివరాలను నార్కోటిక్ పోలీసులు సేకరిస్తున్నారు. గతంలోనూ మస్తాన్ సాయి, లావణ్యపై డ్రగ్స్ కేసులు ఉన్నాయి. తాజాగా వీరితో పాటు పార్టీల్లో పాల్గొన్న వారి వివరాలను సేకరిస్తున్నా నార్కోటిక్స్ పోలీసులు. ఎక్కడి నుంచి డ్రగ్స్ తీసుకొస్తున్నారు, ఎక్కడ పార్టీలు నిర్వహిస్తున్నారు, ఎంత మంది పాల్గొన్నారు అనే అంశాలపై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే గుంటూరులో రాహుల్ అనే వ్యక్తిని నార్కోటిక్ పోలీసులు అరెస్ట్ చేశారు. మస్తాన్ సాయి డ్రగ్ పార్టీ వీడియోలో ఉన్న వారందరూ పరారయ్యారు. మస్తాన్ సాయి కేసులో నార్కోటిక్ పోలీసులు నిఘా పెంచారు. నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌లో మస్తాన్‌సాయిని అరెస్ట్ చేసి జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించారు. యువతులను ట్రాప్ చేసి వారి నగ్న వీడియోలు చిత్రీకరించిన తర్వాత వాళ్లను బ్లాక్‌మెయిల్‌కు పాల్పడ్డాడంటూ లావణ్య ఇచ్చిన ఫిర్యాదుతో మస్తాన్ సాయిని అరెస్ట్ చేశారు పోలీసులు. అయితే ఈ కేసులో కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. మస్తాన్ సాయి ఇంట్లో జరిగిన పార్టీలకు సంబంధించిన వీడియోలో బయటకు వచ్చాయి. అందులో చాలా మంది యువతీ యువకులు పార్టీలో డ్రగ్స్ తీసుకుంటున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో నార్కోటిక్ పోలీసులు డ్రగ్స్ వ్యహారంపై రంగంలోకి దిగారు. ఇప్పటికే గుంటూరు, నెల్లూరు జిల్లాలో నార్కోటిక్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మస్తాన్ సాయి స్నేహితుడు రాహుల్‌ను అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ పార్టీలో ఉన్న ఎనిమిది మంది అమ్మాయిలు, పది మంది అబ్బాయిల వివరాలను నార్కోటిక్ పోలీసులు సేకరించే పనిలో పడ్డారు. వారాంతంలో మస్తాన్ సాయి ఇంట్లోనే డ్రగ్స్ పార్టీలు నిర్వ హించేవాడు. అయితే వీడియోలు బహిర్గతం అవడంతో అందులో ఉన్న వారు పరారీలో ఉన్నారు. వారి మొబైల్స్‌ను స్విచ్‌ఆఫ్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఏడు నుంచి ఎనిమిది సార్ల వరకు జరిగిన డ్రగ్స్ పార్టీల వీడియోలు బయటకు వచ్చాయి. డ్రగ్స్‌ను ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు మస్తాన్ సాయిని కస్టడీకి కోరుతూ నార్సింగి పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు మధ్యాహ్నం తీర్పు వెల్లడించే అవకాశం ఉంది. మస్తాన్ సాయిని కస్టడీలోకి తీసుకుని విచారిస్తే అసలు వాస్తవాలు బయటపడతాయని పోలీసులు భావిస్తున్నారు.

# ప్రభాకర్ కస్టడీ కోరుతూ పోలీసుల పిటిషన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** ప్రిజం పబ్ కాల్పుల కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వస్తుండటంతో ప్రభాకర్‌ను ఏడు రోజుల పాటు కస్టడీకి కోరుతూ పిటిషన్ వేశారు పోలీసులు. అయితే ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ జరుగనుంది. అలాగే ప్రిజం పబ్ కేసులో సాఫ్ట్‌వేర్ రంజిత్ అరెస్ట్ అయ్యారు. ప్రభాకర్‌కు రంజిత్ బస్సులో పరిచయం అయ్యాడు. ప్రభాకర్‌కు రంజిత్ బ్యాంక్ అకౌంట్‌లు సమకూర్చి హెల్ప్ చేసినట్లు తెలుస్తోంది. ఇద్దరు కలిసి బీహార్‌కు వెళ్లి గన్స్ కొనుగోలు చేసినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. ప్రభాకర్ అరెస్ట్‌తో పారిపోయిన రంజిత్‌ను ఎట్టకేలకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం బత్తుల ప్రభాకర్ చంచల్ గూడ జైలులో ఉన్నాడు. ప్రభాకర్‌ను విచారించాలని పోలీసులు భావిస్తున్నారు. అతడు చేసిన నేరాలు, నేరచరిత్రను తెలుసుకోవాలనుకున్నారు. 2013 నుంచి నేరాలు చేయడం షురూ చేశాడు బత్తుల ప్రభాకర్. అప్పటి నుంచి వందల చోట్ల దొంగతనాలకు పాల్పడ్డాడు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారుగా 80 నుంచి వంద వరకు బత్తుల ప్రభాకర్‌పై కేసులు ఉన్నాయి. ప్రధానంగా విద్యాలయాలనే టార్గెట్‌గా చేసుకుని దొంగతనాలకు పాల్పడ్డాడు. సుమారు 23 కేసుల్లో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నాడు ప్రభాకర్. నేరాలు చేసిన సమయంలో పట్టుబడితే తప్పించుకునేందుకు వీలుగా తుపాకులు కొనుగోలు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ గన్స్‌ను బీహార్ నుంచి కొనుగోలు చేసినట్లు గుర్తించారు. అయితే అతడు గన్స్ ఎప్పుడు కొనుగోలు చేశాడు.. గన్స్ కొనుగోలులో సహకరించిన వారు ఎవరు అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేయనున్నారు. అందుకు అనుగుణంగా బత్తులను కస్టడీకి కోరుతున్నారు పోలీసులు. మరోవైపు కొల్లగొట్టిన సొమ్మునంతా ఎక్కడ దాచాడు.. ఎవరెవరకి ఇచ్చాడనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేయనున్నారు. ఇక అతడికి ఎవరైనా సహకరించారా అనే అంశాలపై కూడా విచారణ జరిపిన పోలీసులకు రంజిత్ పేరు బయటకు వచ్చింది. బత్తుల ప్రభాకర్‌కు రంజిత్ సహకరించినట్లు గుర్తించిన పోలీసులు.. అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. రంజిత్ సహకారంతో గన్స్ కొనుగోలు చేసిన నేపథ్యంలో వీరిద్దరికీ ఎవరు సహకరించారు అనే అంశాలపై విచారించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట

### ఆందోళన కలిగిస్తున్న వరుసగా ఫుడ్‌పాయిజన్ కేసులు

### మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు




**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు బాధాకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా దామరవంచ గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ జరిగి, విద్యార్థులు ఆస్పత్రి పాలు కావడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని చెప్పారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వంపై హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒకటి కాదు రెండు కాదు గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు వందల్లో నమోదయ్యాయని అన్నారు.వందల మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కాగా, పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ ఆహారం విద్యార్థులకు పెడితే అరెస్టులు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు.అయినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గురుకులాల తీరు ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, ఆచరణ గడప కూడా దాటదు అనేందుకు గురుకులాల దీన స్థితే నిదర్శనమని అన్నారు. ఆస్పత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# సరిహద్దుల్లో పాక్ చొరబాట్లు భగ్నం

### ఏడుగురిని హతమార్చిన భద్రతా బలగాలు

**శ్రీనగర్, ఫిబ్రవరి 7:** భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించాలన్న పాక్ ఉగ్రవాదుల కుట్రలను భద్రతా బలగాలు భగ్నం చేశాయి. నియంత్రణ రేఖను దాటేందుకు యత్నిస్తుండగా ఏడుగురు చొరబాటుదారులను హతమార్చాయి. మృతుల్లో పాకిస్థాన్ ఆర్మీ సిబ్బంది కూడా ఉన్నట్లు తెలుస్తోంది. జమ్మూ కశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో గల కృష్ణ ఘాటి సెక్టార్‌లో ఫిబ్రవరి 4- 5 మధ్యరాత్రి వేళ ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. నియంత్రణ రేఖను దాటి భారత ఫార్వర్డ్ పోస్ట్‌పై దాడికి యత్నిస్తున్న పాకిస్థాన్ బోర్డర్ యాక్షన్ టీమ్‌పై సైన్యం మెరుపుదాడికి పాల్పడింది. ఈ క్రమంలో జరిగిన కాల్పుల్లో ఏడుగురు చొరబాటుదారులు హతమైనట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి. మృతుల్లో 2-3 పాకిస్థానీ ఆర్మీ రెగ్యులర్స్ ఉన్నట్లు పేర్కొన్నాయి. మిగతా వారు ఉగ్రవాదులని, వారు అల్-బదర్ గ్రూప్‌నకు చెందిన వారై ఉంటారని సదరు వర్గాలు తెలిపాయి. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతి మంత్రం వల్లెవేసిన కొద్ది రోజులకే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. కశ్మీర్ సహా అన్ని సమస్యలన్నింటినీ భారత్‌తో సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నట్లు ఇటీవల ఆయన ఓ కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. జైషే మహ్మద్, లష్కరే తోయిబా వంటి ఉగ్ర సంస్థలు తాజాగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో కశ్మీర్ సంఘీభావ దినం పేరుతో సంయుక్త సదస్సు నిర్వహించినట్లు తెలిసింది. దీనికి హమాస్ కూడా హాజరైనట్లు ప్రచారం జరిగింది. దీంతో భారత నిఘా వర్గాలు అప్రమత్తమయ్యాయి.

# ప్రధాని మోదీతో హీరో నాగార్జున కుటుంబం భేటీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ప్రధాని నరేంద్ర మోదీతో టాలీవుడ్ హీరో అక్కినేని నాగర్జున ఫ్యామిలీ భేటీ అయింది. కుటుంబ సమేతంగా ప్రధాని మోడీని కలిసేందుకు అక్కినేని నాగార్జున, అమల, చైతన్య, శోభిత ధూళిపాళ్ల పార్లమెంటుకు వెళ్లారు. కాగా, హీరో నాగార్జున గతంలో పలుమార్లు ప్రధాని మోదీని కలిశారు. ఇటీవల టాలీవుడ్ దిగ్గజం అక్కినేని నాగేశ్వరరావుపై నరేంద్ర మోదీ ప్రశంసలు కూడా కురిపించారు. భారతీయ సినిమాకు నాగేశ్వరరావు చేసిన కృషిని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర కొనియాడారు. మోదీ చేసిన వ్యాఖ్యలకు హీరో నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించి ధన్యవాదాలు తెలిపారు.

# ఆప్ ఆరోపణలపై ఏసీబీ విచారణకు ఆదేశం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి7(ఆర్ఎన్ఎ):ఆమ్ ఆద్మీ పార్టీని చీల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. ఒక్కో ఎమ్మెల్యే అభ్యర్థికి రూ.15 కోట్ల చొప్పున ఆఫర్ చేశారంటూ ఆ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇప్పటిదాకా ఏడుగుర్ని సంప్రదించారని చెప్పారు. ఈ ఆరోపణలపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ జెట్ స్పీడ్‌లో రియాక్ట్ అయ్యారు. ఆప్ ఆరోపణలపై ఏసీబీ విచారణకు ఆదేశించారు. అక్కడి లెఫ్టినెంట్ గవర్నర్. దీంతో అరవింద్ కేజ్రీవాల్ సహా మరికొందరు ఆప్ నేతల ఇళ్లకు ఏసీబీ అధికారుల బృందాలు బయలుదేరాయి. బీజేపీ తమ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిందంటూ ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. దీనిపై సీరియస్ అయిన బీజేపీ.. నిజానిజాల నిగ్గు తేల్చాలంటూ లెఫ్టినెంట్ గవర్నర్‌కు లేఖ రాసింది. దీనిపై స్పందించిన ఎల్జీ వెంటనే విచారణకు ఆదేశించారు. ఇన్వెస్టిగేషన్ చేయాల్సిందిగా యాంటీ కరప్షన్ బ్యూరోను ఆదేశించారు. కాగా, ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇదే నెల 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. బీజేపీ అధికారం కైవసం చేసుకుంటుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. మరి.. ఢిల్లీ పీఠం ఎవరికి దక్కుతుందో చూడాలి.



# ఇంకెన్నాళ్లీ తిరోగమన చర్యలు

ఏటా స్వాతంత్ర్య సాధించి దాదాపు 78 ఏళ్లు కావస్తున్నా సామాన్యుల జీవితాల్లో మార్పు గురించి మాత్రం ఆలోచించడం లేదు. ఉచిత పథకాలు, తాయిలాలు, ఉచిత బియ్యం, రూపాయికే కిలో బియ్యం, పెన్షన్లు ఇవే అభివృద్ధి, ఇవే పాలన అన్న తీరుగా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయి. పేదవారి పేరు చెప్పి పథకాల పేరుతో పందేరాలు చేస్తున్నారు. తమ అధికారం నిలుపుకోవడమెలా అన్న కోణంలోనే పథకాలు, పందేరాలు సాగిస్తూ పాలన చేస్తున్నారు. అందుకే దేశం అధిక జనాభాకు తోడు అనేకానేక సమస్యలను మోయాల్సి వస్తోంది. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బులతో నేతలు జల్సాలు చేస్తున్నారు. ఇంతకుమించిన అభివృద్ధి జరగడం లేదు. పేదలు ఇంకా పేదలుగానే మగ్గుతున్నారు. పేదల పేరు చెప్పి ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారన్నది ప్రజలు ప్రశ్నించడం నేర్చుకోవాలి. మనకు విదిలిస్తున్న డబ్బులతో అధికా పన్నులు ఏదో ఒక రూపంలో వసూలు చేయక తప్పదని కూడా గుర్తించాలి. ప్రజలు గుడ్డిగా నమ్మిన కారణంగా అభివృద్ధి అన్నది అడుగంటి పోఓతంది. అప్పులు చేసి దివాళా తీయిస్తున్నా..పరిష్కారం చూడడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గత పాలకులు కెసిఆర్, జగన్‌లు రాష్ట్రాలను దివాళా తీయించారు. ఆ అప్పులకు వడ్డీలు కట్టలేక ఇప్పుడు ప్రజలు క్షోభ పడుతున్నారు. అబివృద్ధి ఆగిపోతోంది. ఇలాంటి సందర్భంగా అప్పులుపై చర్చ చేసి, అప్పులు చేయకుండా కట్టడి చేయాలి. అదేపనిగా అప్పులు చేస్తూ పోతే రాష్ట్రాలు దివాళా తీస్తాయి. జీతాలు కూఆ ఇవ్వలేని దుస్థితి వస్తుంది. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడితే ప్రజలు బాగుపడతారని అనుకున్నారు. ఉద్యోగ ఉపాధి లభిస్తుందని అన్నారు. అయితే ఓ కుటుంబం రాజభోగాలు అనుభవించింది. వారి అనుయాయులు పదవులు దక్కించుకున్నారు. భూములు మాయం అయ్యాయి. 7లక్షల కోట్ల అప్పులు చూపారు. ఎపిలో జగన్ కుటుంబం రాజకీయ భోగాలు అనుభవించింది. రాష్ట్ర విభజన పాపం కారణంగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుని పోయి ఒకటి రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. పదేళ్లుగా కేంద్రంలో మోడీ, అతని అనుయాయులు రాజ్యాధికారం అనుభవిస్తున్నారు. కరోనా తరవాత ప్రజల ఆర్థిక స్థితిగతులు అధ్వాన్నంగా మారినా పట్టింపు లేకుండా పోయింది. ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది. ధరలు దాడి చేస్తున్నాయి. తిండిగింజలు కొనడం గగనంగా మారింది. పప్పులు, ఉప్పుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. చమురు ధరలు కారణంగా మరింతగా ధరలు దాడిఇ చేస్తున్నాయి. వివిధ రూపాల్లో పన్నులు పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నాయి. సామాన్యులు ఇల్లు కట్టుకునే భాగ్యం లేని పరిస్థితులు వచ్చాయి. ఇన్సూరెన్స్ చేసుకుందామనుకున్నా జిఎస్టీ కొరడాలు ఝులిపిస్తున్నారు. ఇవన్నీ చర్చించడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో చర్చించగలిగేలా ఇవన్నీ ఉన్నాయి. కానీ తొలిరోజే రాష్ట్రపతి ప్రసంగాన్ని కాంగ్రెస్ బహిష్కరించింది. అమెరికా నుంచి అక్రమ వలసదారులను పంపితే యాగీ చేస్తున్నారు. ఏ దేశంలో అయినా ఇది సాధారణమే. మనం మాత్రమే మిన్నకున్నాం. ఉపాధి కోసం విదేశాలకు వెళుతున్నారంటేనే దేశంలో అవకాశాలు లేవని అర్థం. జిఎస్టీపై పార్లమెంటులో ప్రస్తావన వస్తే చర్చించలేని పెద్దలు పేదల గురించి, దేశం పురోగతి గురించి ఆలోచిస్తారంటే ఎలా నమ్మడం. వీరి చేతుల్లో ఉన్న పనులనే చేయడం లేదు. జిఎస్టీ ట్యాక్సులను తగ్గించలేని వారు, ఉపాధి కల్పనకు ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోలేని వారు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన లేని వారు, నదీ జలాలలను సద్వినియోగం చేయాలనే పట్టుదల లేని వారు..దేశాన్ని అబివృద్ధి చేస్తామంటే నమ్మగలమా? దేశం అభివృద్ధి చెందాలంటే మానవ వనరులను ఉపయోగించుకోవాలి. వ్యవసాయిక దేశంగా ఉన్న మన దేశంలోని భూములను వినియోగంలోకి తీసుకుని రావాలి. నీరు సముద్రం పాలు కాకుండా వాడుకోగలగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాజకీయ నాయకుల జీతభత్యాలు తొలుత తగ్గించాలి. పెట్టుబడులు పెరగాలి. తయారీ, సేవలు, ఎగుమతుల తయారీ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కొత్త సాంకేతిక పరిజ్ఞానం కోసం పరిశోధనలు చేయాలి. దేశ యువతకు ఉపాధి చూపించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ దిశగా మన ఆర్థిక విధానాలు వుండాలి. అప్పుడే తయారీ రంగంతో పాటు, మౌళిక రంగాలు అంటే రైల్వే, రోడ్లు, గృహ వసతి, నీటి పారుదల, విద్యుత్, విద్య, వైద్య రంగాలతో పాటు వ్యవసాయాభివృద్ధికి పెట్టుబడులుగా పెరుగుతాయి. విపక్షాలుప్రజల సమస్యల కన్నా సొంత ఎజెండాతో పనిచేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ళు పూర్తయ్యే 2047 నాటికి మన దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరుస్తామని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనల్లో డొల్లతనం తప్ప మరోటి కాదు. గత పదేళ్లుగా చేసిన, చేస్తున్న నిర్వాకంతో ప్రజలు బతికి బట్ట కట్టడమే భారంగా మారుతోంది. వికసిత భారత్ పేరుతో ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నాలు సాగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశం అంటే ప్రజలు తమంత తాముగా బతకగలగాలి. అందుకు అనువైన పరిస్థితులు కల్పించాలి. స్వయం ఉపాధి రంగాలు బలపడాలి. వ్యవసాయం బలోపేతం కావాలి. రైతులు ధీమాగా బతకగలగాలి. కానీ అలా జరగడం లేదు. దేశంలోని ప్రజల సగటు తలసరి ఆదాయాన్ని బట్టి అభివృద్ధి చెందిన, చెందుతున్న లేదా వెనుకబడిన దేశాలుగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు లెక్కగడుతాయి. ప్రజలు సొంతంగా ఇళ్లు కొనుక్కోలేక పోతున్నారంటేనే దేశం అభివృద్ధి చెందడం లేదని అర్థం. మూడు కోట్ల ఇళ్లు కట్టిస్తామని మోడీ చేసిన ప్రకటన దేశ దౌర్భాగ్య పరిస్తితులను సూచిస్తోంది. ఈ రంగాల్లో పెట్టుబడి ఖర్చులు ఎక్కువ,ఆదాయం తక్కువ. కావున, ప్రైవేట్ పెట్టుబడులు రావు. ప్రభుత్వ మే ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలి. కానీ 1991 తర్వాత అమలవుతున్న ప్రపంచీకరణ విధానాలు సరిగ్గా ఇందుకు విరుద్ధంగా వున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, రైల్వే, రోడ్లు, విమానాశ్ర యాలు, ఓడరేవులు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, టెలికం, విద్య, వైద్య రంగాలతో పాటు కీలకమైన వ్యవసయాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే విధానాలను గత 25 సంవత్సరాలుగా పాలకులు అమలు చేస్తున్నారు. దీని ఫలితంగా దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది. ఈ విధానాలు పోతేనే దేశం బాగుపడుతుందని గుర్తించాలి.

# ఓటర్లలో జాబితాలో అవకతవకలు

- ఓటు కోసం చేసుకున్న వారికంటే జాబితాలో ఎక్కువ : రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఓటు కోసం నమోదుచేసుకున్న వారిసంఖ్య కంటే ఎక్కువమందిని ఎన్నికల సంఘం చూపిస్తోందన్నారు. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాపై తాము అధ్యయనం చేశామని, ఎన్నో అవకతవకలు బయటపడ్డాయన్నారు. ఎన్సీపీ(శరద్ పవార్), శివసేన(ఉద్ధవ్) పార్టీ నేతలతో కలిసి రాహుల్ గాంధీ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. నమోదు చేసుకున్న ఓటర్లతో పోలిస్తే ఎన్నికల సంఘం ప్రకటించిన జాబితా ఎక్కువుగా ఉందన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై తాము ఎన్నికల సంఘానికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో అక్రమాలపై పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు జరిగిన తర్వాత భారీ సంఖ్యలో కొత్త ఓటర్లు నమోదయ్యారన్నారు. లోక్‌సభ ఎన్నికలు జరిగిన ఐదు నెలలకు శాసనసభ ఎన్నికలు జరగ్గా.. ఈ ఐదు నెలల్లో మహారాష్ట్రలో 39 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారన్నారు. 2019 విధానసభ ఎన్నికల తర్వాత నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు 32 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదుకాగా.. కేవలం ఐదు నెలల్లో 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిచిన నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు అధికంగా నమోదయ్యారన్నారు. కేవలం ఇండియా కూటమిని ఓడించడానికి బీజేపీ ఎన్నికల సంఘం సహాయంతో సరికొత్త కుట్రకు తెరలేపిందన్నారు. అన్ని రాష్ట్రాల్లో ఇదే వ్యూహాన్ని బీజేపీ అమలు చేస్తోందన్నారు. భారీ సంఖ్యలో ఓటర్ల నమోదు వెనుక కుట్రదాగి ఉందని రాహుల్ గాంధీ ఆరోపించారు. మహారాష్ట్రలో గత ఏడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలుచుకున్న ఇండియా కూటమి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసింది. తాజాగా మహారాష్ట్రలో ఎన్నికల జాబితాలో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ఒకరోజు ముందు రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం ఆసక్తి రేపుతోంది. ఇండియా కూటమి ఆరోపణలపై బీజేపీ ఎలా స్పందిస్తుందనేది వేచి చూడాలి.

## వెనక్కి పంపించే జాబితాలో మరో 487 మంది

### విదేశాంగశాఖకు అమెరికా సమాచారం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7 :** అక్రమ వలసదారులను తరలింపు పక్రియను జోరుగా కొనసాగిస్తున్న అమెరికా ఇప్పటికే 104 మంది భారతీయులను వెనక్కి పంపించింది. ఈ క్రమంలో అమెరికా బహిష్కరణ తుది జాబితాలో 487 మంది భారతీయులు ఉన్నట్లు భారత విదేశాంగశాఖ వెల్లడించింది. ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వం భారత్‌కు తెలియజేసినట్లు పేర్కొంది. వలసదారులను సంకెళ్లు వేసి తరలిస్తున్నారని వస్తోన్న ఆరోపణలపై స్పందిస్తూ.. వీటికి సంబంధించి అమెరికా వద్ద తమ ఆందోళన తెలియజేశామని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా అమెరికాతో సంప్రదింపులు జరుపుతామన్నారు. అక్రమంగా అమెరికా వెళ్లినట్లు గుర్తించిన భారతీయులను సురక్షితంగా తీసుకువస్తామన్నారు. సైనిక విమానాల్లో తరలిస్తోన్న పక్రియపై మిస్రీ స్పందిస్తూ.. తాజా బహిష్కరణ పక్రియ మునుపటి విమానాలతో పోలిస్తే భిన్నంగా ఉందన్నారు. అయినప్పటికీ.. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అమెరికా ప్రభుత్వ విధానంలోనే పేర్కొన్న ఈ సందర్భంగా విషయాన్ని గుర్తుచేశారు.అక్రమ వలసదారులను తిరిగి స్వదేశాలకు పంపించే పక్రియ (ఆ÷ఔనీసబిజీబితినీని) కొత్తదేమీ కాదని భారత ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. గడిచిన 15 ఏళ్లలో 15,756 మంది భారతీయులను వెనక్కి పంపించినట్లు విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ తెలిపారు. 2009లో ఈ సంఖ్య 734గా ఉండగా.. 2019లో గరిష్ఠంగా 2042 మందిని తిరిగి పంపించిందన్నారు.



## కుంభమేళాలో మరో అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** మహా కుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం సంభవించింది. అగ్నిప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమయ్యారు. అగ్నిమాపక యంత్రాల సాయంతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది. కుంభమేళాలో వరుస ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంలో ఇలాంటి ఘటనలు టెన్షన్ కలిగిస్తున్నాయి. మౌని అమావాస్య సందర్భంగా జనవరి 29వ తేదీన కుంభమేళాలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఆ ఘటనలో 30కి పైగా మంది ప్రాణాలు కోల్పోయారని, సుమారు 60 మంది గాయపడ్డారని సమాచారం. తాజాగా శంకరాచార్య మార్గంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కుంభమేళా మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం ఇది నాలుగోసారి. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాల కోసం కోట్లలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియాలో నెటిజన్స్ కోరుతున్నారు.


## మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారు

### 10 నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో పర్యటన

### 12, 13 తేదీల్లో అమెరికాలో టూర్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 7:** ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 10నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో; 12, 13 తేదీల్లో అమెరికాలో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. పారిస్‌లో జరిగే కృత్రిమ మేధ సదస్సులో పాల్గొనేందుకు ఈ నెల 10వ తేదీన మోదీ ఫ్రాన్స్‌కు బయల్దేరి వెళ్లనున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. కెడారచీ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను ప్రధాని పరిశీలించ నున్నారని మిస్రీ తెలిపారు. అనంతరం 12వ తేదీ సాయంత్రానికి వాషింగ్టన్ డీసీకి చేరుకోనున్న మోదీ.. 13వ తేదీన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో భేటీ అవుతారని సమాచారం. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి భేటీ కాబోతున్న ప్రధాని మోదీ.. ఈ సందర్భంగా ఆయనతో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది. పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో మోదీ అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.




## ఇన్ఫోసిస్ సంచలన నిర్ణయం

### 400 మంది ట్రైనీలకు లేఆఫ్ ప్రకటన

**బెంగళూరు, ఫిబ్రవరి 7:** ఫ్రెషర్ల నియామకాల విషయంలో ఆ మధ్య తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఇన్ఫోసిస్ ఎట్టకేలకు గతేడాది వారిని విధుల్లోకి తీసుకుంది. అయితే, ఇందులో కొంతమందికి సంస్థ తాజాగా ఉద్వాసన పలికినట్లు తెలుస్తోంది. కర్ణాటకలోని మైసూరు క్యాంపస్‌లో దాదాపు 400 మంది ట్రైనీలకు లేఆఫ్‌లు ప్రకటించినట్లు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. వరుస ఎవాల్యుయేషన్ పరీక్షల్లో విఫలమవడంతో వారిని తొలగించినట్లు తెలుస్తోంది. గతేడాది అక్టోబర్‌లో ట్రైనీలుగా చేరిన వారిలో సగం మందిపై వేటు పడినట్లు సమాచారం. వరుసగా మూడు ఎవాల్యుయేషన్ పరీక్షల్లో ఫెయిల్ అయిన వారిని తొలగిస్తున్నారట. ట్రైనీలను బ్యాచ్‌ల వారీగా పిలిచి వారితో 'మ్యూచువల్ సెపరేషన్' లెటర్లపై సంతకాలు చేయించుకుంటున్నట్లు సదరు కథనాలు తెలిపాయి. అయితే, దీనిపై ఇన్ఫోసిస్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. 'ఇది చాలా అన్యాయం. మేం ఫెయిల్ అవ్వాలనే ఉద్దేశంతోనే ఆ పరీక్షలను చాలా కఠినంగా పెట్టారు. ఇప్పుడు మా భవిష్యత్తు కష్టంగా మారింది' అని ఉద్వాసనకు గురైన ఓ ట్రైనీ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల్లోపు ట్రైనీలంతా క్యాంపస్‌ను వీడాలని అల్టిమేటం జారీ చేసినట్లు సమాచారం. ఈ పరిణామాలపై నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంఎ÷-లాయిస్ సెనెట్ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై కార్మిక శాఖకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపింది. 2022-23 నియామక పక్రియలో భాగంగా 2000 మంది ఫ్రెషర్లను ఇన్ఫోసిస్ ఎంపిక చేసింది. సిస్టమ్ ఇంజినీర్, డిజిటల్ స్పెషలిస్ట్ ఇంజినీర్ తదితర పోస్టులకు ఎంపిక చేస్తూ, వారికి అదే ఏడాది ఆఫర్ లెటర్లు ఇచ్చింది. వారంతా 2022 బ్యాచ్ ఉత్తీర్ణులు. అన్ని రకాల పరీక్షలను పూర్తి చేసినా వీరిని విధుల్లోకి తీసుకోవడంలో మాత్రం ఆలస్యం చేస్తూ వచ్చారు. దీంతో కంపెనీపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో పాటు కార్మిక శాఖ వద్ద ఫిర్యాదు సైతం నమోదైంది. ఈ క్రమంలో రెండేళ్లు ఆలస్యంగా 2024 ఏప్రిల్‌లో వారిని ఉద్యోగాల్లోకి తీసుకుంది.

## టిటిడి బోర్డు రద్దు చేయాలన్న పిటిషన్ కొట్టివేత



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** తితిదే బోర్డును రద్దు చేయాలన్న పిటిషన్‌ను సుప్రీంకోర్టుకొట్టివేసింది. తితిదే బోర్డు, తిరుపతి తొక్కిసలాట ఘటనపై రామచంద్ర యాదవ్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానం పర్యవేక్షణలో విచారణ జరగాలని, తొక్కిసలాట ఘటనలో పరిహారం పెంచాలని అందులో పేర్కొన్నారు. ఈ క్రమంలో సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. పిటిషన్‌లో పేర్కొన్న అంశాలపై ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడంలేదని పేర్కొంది. పిటిషన్‌పై విచారణకు నిరాకరించింది.

## అమెరికాలో తెలుగు విద్యార్థి ఆత్మహత్య

### పాస్‌పోర్ట్ సీజ్ చేయడంతో అవమానంతో బలవన్మరణం

**న్యూయార్క్, ఫిబ్రవరి 7 :** ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఓ తెలుగు విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తుమ్మేటి సాయికుమార్ రెడ్డి అనే యువకుడు పైచదువుల కోసం యుఎస్ కు వెళ్లాడు. తన స్నేహితులతో కలిసి ఉంటున్న సాయికుమార్.. ఓ వైపు చదువుతూనే.. మరోవైపు న్యూయార్క్‌లో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నాడు.అయితే, ట్రంప్ రెండోసారి అధికారంలోకి రావడంతో.. చదువుల కోసం వచ్చి అమెరికాలో ఉద్యోగం చేస్తున్న విదేశి విద్యార్థులను వెనక్కి పంపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల ఫెడరల్ అధికారుల తనిఖీల్లో భాగంగా సాయి కుమార్ రెడ్డి పాస్‌పోర్ట్‌ను సీజ్ చేశారు. దీంతో ఆందోళనకు గురైన అతను పనిచేస్తున్న కార్యాలయంలోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే, సాయికుమార్ ఆత్మహత్య గురించి కుటుంబ సభ్యులకు సమాచారం అందలేదని అతని స్నేహితులు చెబుతున్నారు. సాయికుమార్ ఫోన్‌లాక్ చేసి ఉండటంతో..అతని తల్లిదండ్రులకు ఎలా సమాచారం ఇవ్వాలో తెలియక స్నేహితులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ఆత్మహత్య విషయాన్ని అమెరికా నుంచి తెలుగు మీడియాకు స్నేహితులు సమాచారం అందించినట్లు తెలుస్తోంది.



## చెక్కుల పంపిణీ

ప్రజానావ, జూబ్లీహిల్స్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ శుక్రవారం షేక్‌పేట్ డివిజన్ జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మికి సంబంధించిన 99మంది లబ్ధిదారులకు రూ.99,11,484 విలువ గల చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్‌పేట్ మండల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, వీఆర్వో నాగారాజ్, డివిజన్ ప్రెసిడెంట్ ప్రదీప్ కుమార్, ఎల్లేష్, లక్ష్మణ్, రాజ్ కుమార్, అక్బర్, విక్టర్ రాజు, సరస్వతి, సునీత, పార్వతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు చల్మెడ పరామర్శ

**ప్రజానావ, భీమారం:** భీమారం మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన మేడిచలిమల రాజేశం కు ఇటీవల వెన్నుపూస ఆపరేషన్ కాగా బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు శుక్రవారం పరామర్శించారు. వీరితో పాటు కమ్మరిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వన్నెల దశ గౌడ్ సోదరుడు ధర్మయ్య గౌడ్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను, పసునూరు గ్రామానికి చెందిన బానోతు రాజు ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను, రాజలింగంపేట గ్రామానికి చెందిన గుగ్గిళ్ల గంగరాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, అజిత్ రావ్, సురేశ్, నెల్లూట్ల ప్రభాకర్, అర్జున్, లోలపు రాజిరెడ్డి, రాజేశ్వరెడ్డి, మకిలి దాస్, రాజోజీచారి, రాజేందర్, ఆదిరెడ్డి, సురేందర్‌రావు, లక్ష్మణ్, నరేందర్, రమేశ్, కృష్ణ తదితరులున్నారు.



# డెయిరీ, టెక్స్ టైల్ రంగాల్లో ఎగుమతుల కోసం చిత్తశుద్ధితో కృషి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ప్రజానావ, సిరిసిల్ల:** డెయిరీ, టెక్స్ టైల్ రంగాల్లో ఎగుమతుల కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డిస్టిక్ లెవెల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా నుంచి ఎగుమతి చేసేందుకు వీలుగా అవకాశం ఉన్న 2,3 ఉత్పత్తులను గుర్తించి వాటిని ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. నాబార్డ్, ఎంఎస్ఎంఈలు, జాతీయ డైయిరీ డెవలప్మెంట్ బోర్డుతో సమన్వయం చేసుకుంటూ పాల ఉత్పత్తులు, సిరిసిల్ల బ్రాండ్‌తో వస్త్రాలు తయారు చేసే ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. వీటికి బ్రాండింగ్ కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో యాక్టివ్ గా ఉన్న ఎఫ్.పి.ఓ లకు ఎక్కువ మార్కెటింగ్ అందేలా చూడాలని అన్నారు. మన దగ్గర ఉన్న వస్త్ర పరిశ్రమ నుంచి ఎగుమతులు చేసేందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. టెక్స్ టైల్ రంగంలో ప్రపంచంలో ఎక్కడ ఎంతమేర డిమాండ్ ఉంది.. ఎటువంటి వస్త్ర ఉత్పత్తులు ఎగుమతి చేయొచ్చు వంటి వివరాలను పరిశీలించాలన్నారు. చేనేత కార్మికులతో రెగ్యులర్ గా సమావేశాలు, ట్రైనింగ్ లు నిర్వహిస్తూ అవగాహన



కల్పించాలని అన్నారు. మన దగ్గర యూనిక్ సేలింగ్ పాయింట్ ఉండాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న బీఎంసీ పూర్తిస్థాయిలో నడిచేలా చూడాలని, దీనికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పాడి రైతులతో సంప్రదింపులు జరిపి మన దగ్గర పాలు పోసేలా కార్యాచరణ తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో కేవీఎస్ శైలజా, పర్సనల్ ప్రైవేట్ సెక్రటరీ, అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్స్, కామర్స్ ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి.రవీందర్ రెడ్డి, సాగర్, ఏ.డి. హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్, విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ టీ.ఎన్.మల్లికార్జున్, టెక్స్‌టైల్ పార్క్ పరిశ్రమల అసోసియేషన్ అధ్యక్షుడు అన్నల్ దాస్ అనిల్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు టి.హనమంతు, ఎంపి భారతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ అభ్యర్థి



**ప్రజానావ, కరీంనగర్:** కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా నిరుద్యోగులు, పట్టభద్రులు గత బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యానికి మోసపూరిత వాగ్దానాలకు బలయ్యారన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ భృతి, ఉపాధి కల్పన పేరుతో రెండు పార్టీలు నిరుద్యోగ పట్టభద్రులకు తీవ్ర నష్టం చేశాయని తెలిపారు. ఎన్నికల సందర్భంగా తాత్కాలిక హామీలతో ఆకర్షించి రెండు పార్టీలు పట్టభద్రులను తీవ్రంగా మోసగించాయన్నారు. ఈ ఎన్నికలు విద్యావంతులైన ఓటర్లకే కాకుండా రాష్ట్ర భవిష్యత్తు కూడా కీలకమన్నారు. ఎందుకంటే ఏడాది కింద ప్రతి నెల నిరుద్యోగ భృతి ప్రతినెల 4000 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, నేటికీ ఏ ఒక్కరికి ఇవ్వలేదని, నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ కు ఈ ఎన్నికల్లో ఓట్లు వేస్తే నిరుద్యోగ పట్టబద్రులు ఉజ్వల భవిష్యత్తును నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందుకే నిరుద్యోగ పట్టభద్రులకు లోగడ జరిగిన అనుభవాలను, నష్టాలను దృష్టిలో ఉంచుకొని, కాంగ్రెస్ బిఆర్ఎస్ ల మోసాలను గ్రహించి, బీజేపీకి ఈ ఎన్నికల్లో ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ నాంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని శుక్రవారం 36,256 మంది భక్తులు దర్శించుకున్నారని ఈవో వినోద్ తెలిపారు. ఉదయం నుంచే భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ధర్మగుండంలో స్నానమాచరించి మొక్కులు చెల్లించుకున్నారు.

- ప్రజానావ, వేములవాడ

# అట్టహాసంగా ప్రసన్న హరికృష్ణ నామినేషన్



- మద్దతుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ గౌడ్
- ఓగ్గు డోలు నృత్యాలు, డప్పు చప్పుళ్లతో ర్యాలీగా కలెక్టరేట్‌కు
- నీరాజనం పలికిన గ్రాడ్యుయేట్స్, నిరుద్యోగులు
- స్వచ్ఛందంగా తరలివచ్చిన 5వేల మంది పట్టభద్రులు, అభిమానులు

**ప్రజానావ, కరీంనగర్:** కరీంనగర్ నిజమాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ శుక్రవారం అనుచరగణం, మద్దతుదారులు, అభిమానులు, పట్టభద్రులు భారీగా వెంట తరలి రాగా నామినేషన్ దాఖలు చేశారు. కరీంనగర్ ఎస్సారార్ కాలేజీ నుంచి ఓగ్గుడోలు నృత్యాలు, అభిమానుల నృత్యాలుతో ఓపెన్‌టాప్ జీపులో కోర్టు చౌరస్తా, ఆర్ అండ్ బి గెస్ట్ హుజ్, తెలంగాణ చౌక్, ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా కలెక్టరేట్ చేరుకుని తన నామినేషన్‌ను ధాఖాలు చేశారు. ర్యాలీకి ముందు ఎస్సారార్ కాలేజీ వద్ద భారీగాతరలి వచ్చిన పట్టభద్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మీరు ఉన్నరనే భరోసాతో ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచానని, యువతకు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటిచ్చారు. హరికృష్ణ మాట్లాడుతూ తన 19 ఏళ్ల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత పక్షాణ ప్రశ్నించే గొంతుకనై వారి సమస్యలను పరిష్కరింప చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పట్టభద్రులు, మేధావులు మౌనం వీడాల్సిన సమయం ఆసన్నమైనదని, ఇప్పుడు మౌనం వీడకుంటే ఎప్పటికి మౌనంగా ఉండాల్సి వస్తుందన్నారు.

### ఊసరవెల్లి రంగులు మార్చినట్లు..

విద్యా వ్యాపారం చేసే వ్యక్తులు, ఊసరవెల్లి రంగులు మార్చినట్టు, తోడేలు జింక చర్మం కప్పుకున్నట్లుగా రాజకీయాల్లోకి వస్తున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఫీజుల్లో నయా పైసాకూడా తగ్గించలేని వారు ఇప్పుడు విద్యార్థులకు న్యాయం చేస్తామని, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తానని ఉత్తర కుమారుడిలా ప్రగాల్భాలు పలుకుతున్నారని ఆయన ఏద్దేవా చేసారు. ఐఐటీ, నీట్, అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో విద్య అందిస్తున్నమని విద్యార్థుల, వారి తల్లిదండ్రులను పీడించి వేలాధి కోట్ల రూపాయలు ఆస్తులు, బిల్డింగ్‌ల మీద బిల్డింగ్‌లు కట్టిన వ్యక్తులు ఇప్పుడు వాటిని కాపాడుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చారన్నారు. పట్టభద్రులు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు వాస్తవాలు గమనించాలన్నారు. మీ వాడిగా, మీ గొంతుకగా, మీ సమస్యల పరిష్కారానికి నిత్యం పోరాటం చేయడానికే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, నిరుద్యోగులు, పట్టభద్రులు మరియు ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.









# బీసీ జాబితా నుంచి ముస్లింలను తొలగించాలి!

## బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్

**ప్రజానావ, ఆసిఫాబాద్:** ముస్లింలను బీసీ జాబితాలో తొలగించాలని బీజేపీ అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ అన్నారు. శుక్రవారం రెబ్బెన మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోని మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన సర్వే సరిగా నిర్వహించలేని కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల లెక్కలు ఎందుకు తగ్గించారు అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన సమగ్ర తప్పుల తడక అని అన్నారు . రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచు తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కుట్రలో భాగంగా బీసీలను నట్టేట ముంచిదని మండిపడ్డారు. బీసీల జనాభా 21 లక్షలు తగ్గించి ఓసీల జనాభా పెంచి , ముస్లింలను బీసీలలో కలిపి వారిని ముస్లిం బీసీగా చేర్చడం అన్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుల్బం చక్రపాణి , మండల ప్రధాన కార్యదర్శి జగన్నాథ ఓదెలు, నాయకులు ఇప్ప ప్రసాద్ , జంగాపల్లి రాజేష్, జుగునాక నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# వింత వ్యాధితో కుక్కలు మృతి




**ప్రజానావ, తాండూర్:** తాండూర్ మేజర్ గ్రామపంచాయతీలో సంరక్షణ లేని వీధి కుక్కలను తరలించే క్రమంలో వ్యాధి సోకిన కుక్కలే మృతి చెందాయని, మత్తుమందు ఇచ్చి చంపి వేశారన్న దానిలో నిజం లేదని కాంగ్రెస్ మండలాధ్యక్షులు ఎండీ ఈసా, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ తెలిపారు. శుక్రవారం తాండూర్ ప్రెస్ క్లబ్ లో వారు విలేకరులతో మాట్లాడారు. ప్రజావాణిలో పలుమార్లు వచ్చిన ఫిర్యాదులు,ప్రజా ప్రతినిధులు, ప్రజల అభిప్రాయం మేరకే టామ్ టామ్ నిర్వహించి గ్రామపంచాయతీలో వీధి కుక్కల నిర్మూలనకు ఎంపీడీవో చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వీధి కుక్కలన్నింటికీ మత్తుమందు ఇచ్చి అడవికి తరలించే క్రమంలో కొన్ని వ్యాధి బారిన పడ్డ కుక్కలు మత్తుమందు వికటించి మృతి చెందాయని తెలిపారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన సంఘటన కాదని వారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పట్టెం విష్ణు కళ్యాణ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మంతెన శివకృష్ణ, మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్కె సాగర్, కేశెట్టి సంతోష్, ఆగిడి సంతోష్, కోరాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ రథం ప్రారంభం



**ప్రజానావ, బెల్లంపల్లి:** తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బెల్లంపల్లి అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ ఏరియాలో శుక్రవారం ఉదయం 8 గంటలకు వైకుంఠ రథం ప్రారంభమైంది. గైని మల్లేష్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం బెల్లంపల్లి పట్టణ ప్రజలకు వైకుంఠ రథం అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రత్నం రాజన్న, రంగ రామన్న, కంటెవాడ నాగేష్ కుమార్, గెల్లీ జయరాం యాదవ్,ముత్తే వెంకటరాజం, గంట శ్రీనివాస్, మేకల రాజయ్య, కనకయ్య గౌడ్, లింగాల రాజేశం, భోగ శ్రీనివాస్,ఎలిగేటి నరసింహులు, తిప్పారపు రాజయ్య, కన్వేని రాజేశం, మహమ్మద్ గోరే, వాసవి రమేష్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పట్టణ ప్రజలు ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన

**ప్రజానావ, ఇచ్చోడ :** ఇచ్చోడ బస్టాండ్ లో– డీసీ సేఫ్టీ వార్డెన్ టీ ప్రేమ్ సింగ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. రోడ్డు దాటేటప్పుడు అటు ఇటు చూసుకొని జాగ్రత్తగా దాటాలని, ఏ వాహనం అయినా అధిగమించ్చేటప్పుడు జాగ్రత్త గా చూసుకొని వెళ్లాలని, చరవాణిలో మాట్లాడుతూ, ఆల్కహాల్ తీసుకొని, డ్రైవింగ్ చేయకూడదని వివరించారు. ద్విచక్ర వాహనం, నాలుగు చక్రాల వాహనం నడిపేటప్పుడు అతి జాగ్రత్త గా నడపాలని సూచించారు.



# ఒక్కరోజు 30 నామినేషన్లు

- గ్రాడ్యుయేట్స్ స్థానానికి 28, టీచర్ ఎమ్మెల్సీకి 2
- ఇప్పటివరకు మొత్తం నామినేషన్లు 58
- పట్టభద్రుల స్థానానికి 49, ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 9

**ప్రజానావ, కరీంనగర్:** మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు శుక్రవారం మొత్తం 30 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి 28 మంది, ఉపాధ్యాయ స్థానానికి ఇద్దరు నామినేషన్లు సమర్పించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్లు స్వీకరించారు.

### పట్టభద్రుల ఎమ్మెల్సీకి స్థానానికి..

కరీంనగర్ మంకమ్మతోటకు చెందిన దయ్యాల ఓం ప్రకాష్, కరీంనగర్ క్రిస్టియన్ కాలనీకి చెందిన డాక్టర్ బండారి రాజ్ కుమార్, కరీంనగర్ క్రిస్టియన్ కాలనీకి చెందిన వి.నరేందర్ రెడ్డి, మంచిర్యాల జిల్లా జన్నారం మండలం శ్రీరామ్ నగర్ కు చెందిన డాక్టర్ రాపాల రాజు, కరీంనగర్ కోతిరాంపూర్ కు చెందిన న్యాంతాబాద్ జనార్ధన్ పట్టపద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం రామచంద్రపూర్ కు చెందిన చిన్నమైల్ అంజిరెడ్డి, కరీంనగర్ భగత్ నగర్ కు చెందిన సంకినేని మధుసూదన్ రావు, ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడకు చెందిన బక్కాడ బాలాజీ, కరీంనగర్ విద్యానగర్ కు చెందిన మెక్కు హేమలత పటేల్, జగిత్యాల జిల్లా కండ్లపల్లి కి చెందిన చందా సాయికుమార్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కి నామినేషన్లు సమర్పించారు. మెదక్ జిల్లా తుఫ్రాన్ కు చెందిన ఎనరెల్లి సాయిబాబా, కరీంనగర్ నగరానికి చెందిన సర్దార్ రవీందర్ సింగ్, సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం అమరావరంనకు చెందిన దార మనోహర్, సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ కు చెందిన లింగం కృష్ణ, హనుమకొండ జిల్లా కమలాపూర్ కు చెందిన శనిగరపు రమేశ్ బాబు పట్టభద్రుల స్థానానికి నామినేషన్లు దాఖలు చేశారు. పెద్దపెల్లి జిల్లా మంథని మండలం పుట్టపాక కు చెందిన సీహెచ్. పురుషోత్తం, కరీంనగర్ నగరానికి చెందిన ప్రసన్న హరికృష్ణ, నిర్మల్ పట్టణానికి చెందిన ఎన్.శ్రీనివాస్, వరంగల్ జిల్లా కాజీపేట మండలం మడికొండకు చెందిన జంక్షన్ బక్క, సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ కు చెందిన సోమగాని నరేందర్ గ్రాడ్యుయేట్ స్థానానికి నామినేషన్లు సమర్పించారు. మంచిర్యాల జిల్లా గౌతమి నగర్ కు చెందిన జావిద్ అహ్మద్, సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేతవారిగూడెంనకు చెందిన బడే నరసయ్య, మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం మల్లంపేట కు చెందిన అంగ సంపత్ యాదవ్, కరీంనగర్ నగరానికి చెందిన మహమ్మద్ ముస్తాక్ అలీ, మెదక్ జిల్లా పల్లికోటానుకు చెందిన నాచారం చంద్రశేఖర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కి నామినేషన్లు దాఖలు చేశారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణానికి చెందిన మధనం గంగాధర్, సిద్దిపేటకు చెందిన దేవునూరు రవీందర్, మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన పెద్దపల్లి సత్యనారాయణ పట్టభద్రుల ఎమ్మెల్సీ కి నామినేషన్ వేశారు.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి నామినేషన్లు..

సిద్దిపేటకు చెందిన వంగ మహేందర్ రెడ్డి, నిజామాబాద్ నగరానికి చెందిన ముత్తారం నరసింహస్వామి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు.

### మరో సెట్ నామినేషన్లు..

ఇదివరకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి యాదగిరి శేఖర్ రావు తరఫున రంగు శ్రీనివాస్ మరో సెట్ నామినేషన్ సమర్పించారు. ఇది వరకే నామినేషన్ సమర్పించిన జమ్మికుంటకు చెందిన సిలివేరి శ్రీకాంత్, జగిత్యాల జిల్లా ధర్మపురి కి చెందిన వేముల కరుణాకర్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి మరో సెట్ నామినేషన్ సమర్పించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి కి చెందిన వేముల విక్రం రెడ్డి, నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం చిట్టాపూర్ కు చెందిన అబ్బగోని అశోక్ గౌడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి మరో సెట్ నామినేషన్ సమర్పించారు. రాపాల రాజు, బక్వాడ బాలాజీ, సాయిబాబా రెండు సెట్ల నామినేషన్ వేశారు. ఉపాధ్యాయ స్థానానికి ఇదివరకే నామినేషన్ వేసిన మల్కా కొమురయ్య తరఫున మల్కా నవీన్ మరో సెట్ నామినేషన్ సమర్పించారు. ఇదివరకే నామినేషన్ వేసిన వై.అశోక్ కుమార్ మరో సెట్ దాఖలు చేశారు. వంగ మహేందర్ రెడ్డి రెండు సెట్ల నామినేషన్ సమర్పించారు. శుక్రవారం నాటికి మొత్తం 58 మంది నామినేషన్లు వేశారు. ఇందులో 49 మంది పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ సమర్పించగా 9 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి నామినేషన్లు దాఖలు చేశారు.

# ప్రాపర్టీ, ట్రేడ్ టాక్స్‌లపై దృష్టి పెట్టాలి

## కరీంనగర్ నగరపాలక సంస్థ కళాభారతిలో అధికారులతో కమిషనర్ సమీక్ష



**ప్రజానావ, కరీంనగర్:** ప్రాపర్టి టాక్స్, ట్రేడ్ టాక్స్ మరియు నల్లా పన్నుల పై దృష్టి పెట్టాలని అధికారులను కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కళాబారతిలో శుక్రవారం వార్డు ఆఫీసర్లు, ఆర్ఐలు, బిల్లు కలెక్టర్లు, సానిటరీ జవానులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆదాయ పన్నుల వసూలు, అసెస్మెంట్లు, అండర్ అసిస్టెంట్లు, అన్ అసెస్మెంట్లు, ట్రైడ్ పన్నులు, ట్రేడ్ లైసెన్స్ లు, నల్లా పన్నులు, నగరపాలక సంస్థ ద్వారా విధించే వివిధ రకాల పెనాల్టీలపై సుదీర్ఘంగా చర్చించారు. సంబంధిత అంశాల్లో అధికారుల సందేహాలను నివృత్తి చేస్తూ పలు సలహాలు, సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. నగరపాలక సంస్థ పరిదిలో 60 డివిజన్లలో వార్డు ఆఫీసర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. స్పెషల్ ఆఫీసర్ ఆదేశాల ప్రకారం డివిజన్ వారిగా 51 రోజుల్లో ఆదాయ పన్న టార్గెట్ 100 శాతం పూర్తి చేయాలన్నారు. డివిజన్లలో సపోర్టి స్టాఫ్ తో భువన్ ఆప్ ఆధారంగా నగరపాలక సంస్థ నియమ నిబంధనల ప్రకారం రీ అసెస్ చేసేలా చర్యలు తీసువాలని ఆదేశించారు. సీడీఎంఏ ఇచ్చిన రూల్స్, ప్రొసిజర్ ప్రకారం కొలతలు తీస్కోని... రీ అసెస్ చేయాలని అన్నారు. అన్ అసెస్మెంట్లు ను అసెస్మెంట్ పరిదిలోకి తీస్కరావాలన్నా నగరంలో ట్రేడ్ లైసెన్స్ పన్నులు వసూలు చేయడంతో పాటు కొత్తగా డివిజన్ వారీగా కొత్త ట్రేడ్ లైసెన్స్ కట్టించాలన్నారు. గతంలో ట్రైడ్ లైసెన్స్ ఉన్న దుకాణాలకు టిన్ నెంబర్ ప్రకారం మళ్లీ రెన్యువల్ చేయాలని అన్నారు. వార్డు ఆఫీసర్లు నగరంలో ప్లాస్టిక్ నివారణ పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్లాస్టిక్ వాడుతున్న వారికి ఫెనాల్టీ, ఫైన్స్ వేసేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. బహిరంగ మల మూత్ర విసర్జన చేసినా కచ్చితంగా పెనాల్టీ వేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ స్వరూప రాణి, ఆర్ఐలు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన చాహాత్ బాజ్‌పాయ్

## స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో ఐసీసీసీ గో లైవ్ కార్యక్రమంలో పలు ప్రాజెక్టుల తనిఖీ



**ప్రజానావ, కరీంనగర్:** స్మార్ట్ సిటిలో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాలు పనితీరును పూర్తి స్థాయిలో పరిశీలించామని కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ సందర్శించారు. ఇందులోని పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, పబ్లికి ఫ్రీ వైఫై, సీసీ సర్వలెన్స్ కెమెరా, సిగ్నల్ సిస్టం, ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, సాలిడి వేస్టు మేనేజ్‌మెంట్ తదితర విబాగాలను స్వయంగా కమాండ్ కంట్రోల్ ద్వారా స్వయంగా తనిఖీ చేశారు. ప్రాజెక్టులన్ని పూర్తి అయ్యాయా లేదా అన్న వివరాలను పీఎంసీ, ఏజెన్సీ వారిని అడిగి తెలుసుకొని పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ను ప్రజలకు వాడుకలోకి తెచ్చేందుకు స్వయంగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పనులు పూర్తయ్యా లేదా అన్న కోణంలో తనిఖీ చేసి పరిశీలించామని తెలిపారు. నగర ప్రజల భద్రత కోసం సీసీ సర్వలెన్స్ కెమెరా ప్రాజెక్టులో 333 హై రెవల్యూషన్ కెమెరాలను అమర్చామని తెలిపారు. అంతేకాకుండా పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, బబ్లిక్ వైఫై, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, తదితర ప్రాజెక్టుల పనులను గో లైవ్ కార్యక్రమంలో తెలుసుకొని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రాజ్ కుమార్, డీఈ లచ్చిరెడ్డి, పీఎంసీ సందీప్, ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
శనివారం
8 ఫిబ్రవరి 2025


# సినిమా చూస్తుంటే.. కెప్టెన్ నుంచి ఫోన్




## శ్రేయస్ అయ్యర్

**నాగ్‌పూర్:** అనూహ్యంగా తుది జట్టులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ సత్తా చాటాడు. భీకరమైన బౌలర్ జోఫ్రా ఆర్చర్‌పై ఆధిపత్యం ప్రదర్శించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో శ్రేయస్ ఆకట్టుకున్నాడు. విరాట్ కోహ్లీ మోకాలి గాయం వల్ల తుది జట్టు నుంచి వైదొలగడంతో శ్రేయస్‌కు ఛాన్స్ వచ్చింది. స్వల్ప వ్యవధిలో ఓపెనర్లు పెవిలియన్‌కు చేరిన అనంతరం క్రీజ్‌లోకి వచ్చిన శ్రేయస్ వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి మూడో వికెట్‌కు 94 పరుగులు జోడించాడు. ఈక్రమంలో కేవలం 36 బంతులకే 59 పరుగులు చేశాడు. అయితే, మ్యాచ్‌లో ఆడటంపై ఓ ఫన్నీ స్టోరీ ఉందని అయ్యర్ వెల్లడించాడు. "మ్యాచ్‌కు ముందురోజు రాత్రి ఓ సినిమా చూస్తూ ఉన్నా. ఆ రాత్రంతా అలానే చూస్తూ ఉండాలనుకున్నా. ఎలాగూ ఛాన్స్ రాదనే భావన. అప్పుడే కెప్టెన్ రోహిత్ శర్మ నుంచి ఫోన్ వచ్చింది. విరాట్ కోహ్లీకి మోకాలిలో వాపు వచ్చింది. నువ్వు మ్యాచ్‌లో ఆడాల్సి ఉంటుందన్నారు. వెంటనే నా రూమ్‌కు వెళ్లి నిద్రపోయా. అందుకే, నాకు ఈ విజయం, ఈ ఇన్నింగ్స్ రెండూ గుర్తుండి పోతాయి. విరాట్‌కు గాయం కావడం వల్లే నాకు అవకాశం వచ్చింది. కానీ, నేను మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగానే ఉన్నా. ఎప్పుడైనా ఛాన్స్ వస్తుందని నాకు తెలుసు" అని శ్రేయస్ తెలిపాడు. "ఇలాంటిదే గత ఆసియా కప్ సమయంలోనూ చోటుచేసుకుంది. నేను గాయపడటంతో నా ప్లేస్‌లోకి మరొక ప్లేయర్ వచ్చాడు. అతడు సెంచరీ సాధించాడు. ఇలా జరగడం ఆటలో సహజమే. నేను గత దేశవాళీ సీజన్ మొత్తం ఆడా. అక్కడ చాలా పాఠాలు నేర్చుకున్నా. ఇన్నింగ్స్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలో తెలుసుకున్నా. నా వైఖరిని మార్చుకోలేదు. నేను ఆడే విధానం మెరుగుపర్చుకున్నా" అని శ్రేయస్ తెలిపాడు.

## శ్రేయస్ కాన్ఫిడెన్స్ అదుర్స్.. పక్కన పెట్టొద్దు : జహీర్ ఖాన్



ఇంగ్లండ్‌తో తొలి వన్డే మ్యాచ్ లో భారత్ ఘన విజయం సాధించింది. శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ హాఫ్ సెంచరీలు సాధించారు. విరాట్ కోహ్లీ కి మోకాలి వాపు కారణంగా తుది జట్టులోకి శ్రేయస్ వచ్చాడు. ఈ విషయాన్ని అతడే మ్యాచ్ అనంతరం వెల్లడించాడు. అద్భుతమైన హాఫ్ సెంచరీతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. శ్రేయస్ ఆత్మవిశ్వాసం అద్భుతమని.. తదుపరి మ్యాచుల్లోనూ ఇలాగే కొనసాగిస్తే బాగుంటుందని భారత మాజీ పేసర్ జహీర్ ఖాన్ వ్యాఖ్యానించాడు. రెండో వన్డే నాటికి విరాట్ సిద్ధమవుతాడని ఇప్పటికే వైస్ కెప్టెన్ గిల్ వెల్లడించిన సంగతి తెలిసిందే. "ప్రతిఒక్కరూ శ్రేయస్ ఇన్నింగ్స్ గురించి మాట్లాడుతున్నారు. కానీ, అతడు ఎదురుదాడి చేసిన తీరు అద్భుతం. అప్పటికే భారత్ రెండు వికెట్లను కోల్పోయి ఉంది. ఆ సమయంలో ఎవరైనా సరే కాస్త నెమ్మదిగా ఆడేందుకు ప్రయత్నిస్తారు. కానీ, శ్రేయస్ కాన్ఫిడెన్స్ స్థాయి అద్భుతంగా ఉండటంతో ప్రత్యర్థిపై దూకుడు ప్రదర్శించాడు. పిచ్ నుంచి బౌలర్లకు కాస్త సహకారం లభిస్తోంది. అలాంటప్పుడు లక్ష్య ఛేదన విషయంలో మేం వెనకడుగు వేసేదే లేదంటూ శ్రేయస్ ముందుకుసాగాడు. శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ పార్టనర్‌షిప్ జట్టు విజయంలో కీలకం. అందుకే, మంచి ఫామ్‌లో ఉన్న బ్యాటర్‌ను పక్కనపెట్టడం సరైంది కాదు" అని జహీర్ వెల్లడించాడు.

## హార్దిక్ పాండ్యనే తదుపరి కెప్టెన్!




**నాగ్‌పూర్:** ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో భారత తలపడుతోంది. ఆ తర్వాత ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగనుంది. రోహిత్‌కు డిప్యూటీగా శుభ్‌మన్ గిల్‌ను మేనేజ్‌మెంట్ ఎంపిక చేసింది. ఒకవేళ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్‌ఇండియాకు సానుకూల ఫలితాలు రాకపోతే జట్టులో పెద్ద మార్పులు ఉంటాయని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా ఓ ఆంగ్ల వెబ్‌సైట్ కథనం ప్రకారం.. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌కు పరాభవం ఎదురైతే హార్దిక్‌ను వన్డేలకు కెప్టెన్‌గా నియమిస్తారని తెలుస్తోంది. "ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కు హార్దిక్ పాండ్యను వైస్ కెప్టెన్‌గా నియమించాలని ఉంది. కానీ, రోహిత్ శర్మ, అజిత్ అగార్కర్ మాత్రం శుభ్‌మన్ గిల్ వైపే మొగ్గు చూపారు. ఇక టీ20ల్లో సూర్యకుమార్ యాదవ్‌కు కెప్టెన్సీ ఉంది. అతడి ఫామ్ ఇబ్బందికరంగా మారింది. దీంతో ఆ జట్టు పగ్గాలను కూడా హార్దిక్ కు అప్పగించే అవకాశం లేకపోలేదు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఫలితం పైనే సారథ్య బాధ్యతలు ఆధారపడి ఉన్నాయి. ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ మెగా టోర్నీ తర్వాత వన్డేలకు గుడ్‌బై చెప్పినా ఆశ్చర్యపోనక్కర్లేదు. గిల్ డిప్యూటీగా ఉన్నప్పటికీ.. హార్దిక్ మంచి ప్రదర్శన చేస్తే అతడికే కెప్టెన్సీ దక్కనుంది. హార్దిక్‌కు చాలా అన్యాయం జరిగిందనే భావన బీసీసీఐలోని పలువురితోపాటు గంభీర్‌కు ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే పాండ్యను పరిమిత ఓవర్ల క్రికెట్‌కు కెప్టెన్‌గా నియమిస్తారు" అని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి.

## నేను దేశం కోసం ఆడుతున్నా.. అవేవీ పట్టించుకోను : హర్షిత్ రాణా




**నాగ్‌పూర్:** ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లో భాగంగా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన హర్షిత్ భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అప్పుడు అది తీవ్ర వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇంగ్లండ్‌తోనే వన్డే సిరీస్‌ను భారత్ ఆడుతోంది. తాజాగా 50 ఓవర్ల క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన హర్షిత్ కీలక వికెట్లు పడగొట్టాడు. మూడు వికెట్లు తీసి తన సత్తా ఏంటో నిరూపించాడు. ఈక్రమంలో కంకషన్ వివాదంపై హర్షిత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. "బయట క్రికెట్‌ను చూసే ప్రతిఒక్కరూ ఏదోఒకటి మాట్లాడుకుంటూనే ఉంటారు. మంచో, చెడో నేను మాత్రం ఆడాలనే కోరుకుంటా. వారి వ్యాఖ్యలను పట్టించుకోను. నా దేశం కోసం బరిలోకి దిగుతా. అంతేకానీ, వాటికి స్పందించాల్సిన అవసరం లేదు" అని హర్షిత్ వ్యాఖ్యానించాడు. "అంతర్జాతీయ వన్డే ఫార్మాట్‌లోకి అరంగేట్రం చేస్తానని ముందు తెలియదు. మైదానంలోకి వచ్చాకనే తెలిసింది. అయితే, నేను మానసికంగా అప్పటికే సిద్ధమై ఉన్నా. ఎప్పుడు అవకాశం వచ్చినా అత్యుత్తమ ప్రదర్శన చేయాలని భావించా. తొలి ఓవర్‌లోనే భారీగా పరుగులు ఇచ్చా. అయితే, క్రికెట్‌లో ఒడిదొడుకులు సహజమే. లెంగ్త్ పైనే దృష్టిసారించా. ఎక్కడ సంధిస్తే వికెట్ వస్తుందో తెలిసింది. రెండో స్పెల్‌లో ప్రత్యేకంగా ఏమీ చేయలేదు. సరైన ప్రాంతంలోనే బంతిని విసిరా" అని హర్షిత్ తెలిపాడు.

## నాకు ముందే తెలుసు

### - అక్షర్ పటేల్

**నాగ్‌పూర్:** బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకొచ్చిన అక్షర్ పటేల్ (52) హాఫ్ సెంచరీ సాధించాడు. గిల్‌తో కలిసి నాలుగో వికెట్‌కు శతక భాగస్వామ్యం నిర్మించాడు. మ్యాచ్ అనంతరం అక్షర్ మాట్లాడుతూ.. "ఎడమ – కుడి కాంబినేషన్ నేపథ్యంలో నేను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకువస్తానని తెలుసు. హాఫ్ సెంచరీ సాధించడం బాగుంది. బౌలింగ్‌లోనూ కీలక సమ యంలో వికెట్లు దక్కాయి. పవర్ ప్లేలో స్పిన్‌తో కట్టడి చే యాలని భావించాం. సరైన ప్లేస్‌లో బంతిని సంధిస్తేనే ఫ లితం సానుకూలంగా ఉంటుందని భావించాం. అందుకు తగినట్లుగానే వేసి వికెట్లు తీశాం" అని అక్షర్ వెల్లడించాడు.

### అక్షర్‌ను ముందుకు తీసుకురావడంపై రోహిత్

"మేం చాన్నాళ్ల తర్వాత వన్డే క్రికెట్ ఆడాం. తొలి మ్యాచ్‌లోనే విజయం సాధించాం. ఆరంభం నుంచే మేం అంచనాలకు తగినట్టుగా ఆడాం. ఇంగ్లండ్ ఓపెనింగ్ బాగున్నప్పటికీ.. మళ్లీ మేం పుంజుకున్నాం. ఎడమ చేతివాటం బ్యాటర్లకు స్పిన్ బౌలింగ్‌ను ఆడటం సులువనే ఉద్దేశంతో అక్షర్ పటేల్‌ను ముందుకు పంపించాం. గిల్, అక్షర్ అద్భుతంగా ఆడారు" అని కెప్టెన్ రోహిత్ తెలిపాడు.




## రోహిత్ మాటలు ధైర్యాన్నిచ్చాయి..

### వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్



**నాగ్‌పూర్:** భారత వన్డే జట్టుకు వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపికైన సంగతి తెలిసిందే. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్‌లోనే అద్భుతమైన ఇన్నింగ్స్‌తో గిల్ (87) అదరగొట్టాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సొంతం చేసుకు న్నాడు. మైదానంలో తనకు కెప్టెన్ రోహిత్ నుంచి పూర్తి స్థాయిలో మద్దతు లభిస్తోందని గిల్ తెలిపాడు. ఏ విషయం చెప్పాలనుకున్నా నిర్మొహమాటంగా చెప్పమని రోహిత్ సూచించినట్లు శుభ్‌మన్ వెల్లడించాడు. "నా బ్యాటింగ్ స్టైల్‌లో పెద్దగా మార్పులు లేవు. కానీ, ఆడే విధానం మార్చు కున్నా. సానుకూల దృక్పథంతో ఆడాను. కొత్త బంతితో పేసర్లకు అనుకూలంగా ఉంటుందని తెలుసు. బ్యాటర్‌గా 70ల్లోకి వచ్చాక పుల్ షాట్లను ఆడేందుకు ప్రయత్నించా. శ్రేయస్ ముందే పేసర్లపై ఎదురుదాడి మొదలుపెట్టాడు. అది మాకు కలిసొచ్చింది. వైస్ కెప్టెన్‌గా మైదానంలోనూ సారథికి అవసరమైన సూచనలు ఇవ్వడానికి సిద్ధంగా ఉంటా. రోహిత్ కూడా ఆ విషయంలో ఏమాత్రం ఇబ్బందిపడొద్దని చెబుతా డు. అతడి మాటలు ఎంతో ధైర్యానిచ్చాయి. ఏవైనా సూచన లు ఇచ్చినా తీసుకుంటాడు. కెప్టెన్‌గా అతడు ఎలా ఆలోచి స్తాడనే దానిని తెలుసుకుంటున్నా" అని వెల్లడించాడు. కోహ్లీ ఫిట్‌నెస్‌పైనా గిల్ ఓ స్పష్టత ఇచ్చాడు. "ఉదయం నిద్ర లేచిన తర్వాత మోకాలి వాపు వచ్చినట్లు కోహ్లీ గుర్తించాడు. అందుకే, అతడికి విశ్రాంతి ఇచ్చాం. అదేమీ పెద్ద సమస్యకాదు. రెండో మ్యాచ్‌కు వచ్చేస్తాడు" అని గిల్ తెలిపాడు.

## జస్‌ప్రీత్ బుమ్రా విషయంలో భారత్‌కే ఆందోళన: పాక్ కోచ్ ఆకిబ్




**నాగ్‌పూర్:** భారత ప్రధాన బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై అనుమానాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇంగ్లండ్‌తో మూడో వన్డే నాటికి జట్టుతోపాటు చేరతాడని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరికొన్ని రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానున్న నేపథ్యంలో భారత్‌కు బుమ్రా అత్యంత కీలకం. పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌తో కూడిన గ్రూప్‌లో టీమ్‌ఇండియా తలపడనుంది. ఈక్రమంలో పాక్ తాత్కాలిక కోచ్ ఆకిబ్ జావెద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'బుమ్రా ఫిట్‌నెస్ విషయంలో భారత్ కాస్త ఆందోళనలో ఉన్నట్లు అనిపిస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీలో ప్రతి జట్టును తేలిగ్గా తీసుకోకూడదు. అత్యుత్తమమైన ఎనిమిది టీమ్‌లు తలపడనున్నాయి. జస్‌ప్రీత్ బుమ్రా వంటి బౌలర్ జట్టులో ఉంటే ఎవరికైనా ప్లస్ పాయింటే. మేం మాత్రం అతడిని ఎదుర్కొనేందుకు ప్రత్యేకంగా ప్రణాళికలేమీ సిద్ధం చేసుకోలేదు" అని వెల్లడించాడు.

**అదే మంచి ఎంపిక..** ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ప్రకటించిన జట్టుపై మాజీల నుంచి వచ్చిన విమర్శలను ఆకిబ్ కొట్టిపడేశాడు. "ఏదో రెండు మ్యాచుల్లో ప్రదర్శన ఆధారంగానే జట్టులో మార్పు చేశామనడం సరికాదు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందునుంచి అనుకున్న జట్టునే ఎంపిక చేశాం. గ్రూప్ స్టేజ్‌లో మూడు మ్యాచ్‌లు ఆడాల్సిఉంది. ఏడుగురు స్పెషలిస్ట్ బ్యాటర్లు, నలుగురు బౌలర్లు. ఇందులోనే ఇద్దరు ఆల్‌రౌండర్లు ఉన్నారు. ఫహీమ్, ఖుష్దిల్ మంచి ఎంపిక. ఎందుకంటే ఉపఖండ పిచ్‌లపై రాణిస్తారనే నమ్మకం ఉంది" అని వెల్లడించాడు.

## అంతర్జాతీయ క్రికెట్‌కు గడాఫీ స్టేడియం సిద్ధం: పీసీబీ

**లాహోర్:** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీతో సహా అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు లాహోర్‌లోని గడాఫీ స్టేడియం సిద్ధంగా ఉందని పీసీబీ ప్రకటించింది. స్టేడియం పునర్నిర్మాణం, నవీకరణ పనులు రికార్డు స్థాయిలో 117 రోజుల్లోనే పూర్తయ్యాయని గురువారం వెల్లడించింది. పునరుద్ధరించిన గడాఫీ స్టేడియంలో నూతన ఫ్లడ్‌లైట్లు, కార్పొరేట్ బాక్సులు, ఎలక్ట్రానిక్ స్కోరుబోర్డులు, ఎల్ఈడీ టవర్లు సహా మెరుగైన వసతులు ఏర్పాట్లు చేసినట్లు పీసీబీ తెలిపింది. స్టేడియం సీటింగ్ సామర్థ్యం పెంచినట్లు చెప్పింది. శుక్రవారం పాక్ ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ స్టేడియాన్ని అధికారికంగా ప్రారంభిస్తారు. "భయాలు, విమర్శలు వెల్లువెత్తినప్పటికీ స్టేడియాన్ని సకాలంలో సిద్ధం చేయడానికి పగలు, రాత్రి పనిచేసిన వారందరికీ కృతజ్ఞతలు" అని పీసీబీ చీఫ్ మోసిన్ నక్వి తెలిపాడు. స్టేడియంలో పనుల్ని పూర్తిచేయడంలో పీసీబీ కనీసం అయిదు వారాలు వెనుకంజలో ఉన్నట్లు ఇటీవల కథనాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో గడాఫీ స్టేడియం సిద్ధమైనట్లు పీసీబీ ప్రకటించింది. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఈనెల 12లోపు లాహోర్, కరాచి, రావల్పిండి స్టేడియాల్ని ఐసీసీకి పీసీబీ అప్పగించాలి. కరాచి స్టేడియంలో ఇంకా పనులు పూర్తి కాలేదు.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

8
శనివారం
8 ఫిబ్రవరి 2025



# నాగచైతన్య, సాయిపల్లవి సినిమా
# 'తండేల్' ఎలా ఉందంటే..!

**నాగచైతన్య, సాయిపల్లవి జంటగా నటించిన 'తండేల్'పై ఆడియన్స్‌కి ఆసక్తిని రెట్టింపు చేశాయి. మరి అందరి అంచనాలనూ 'తండేల్' అందుకున్నాడా? అనుకున్నట్టుగా సినిమా విజయం సాధించిందా? ఈ ప్రశ్నలకు సమాధానం కావాలంటే ముందు కథలోకి వెళ్లాలి..**

రివ్యూ

శ్రీకాకుళం జిల్లా మత్స్యలేశ్యం గ్రామానికి చెందిన జంట రాజు(నాగచైతన్య), సత్య(సాయిపల్లవి). ఇద్దరూ మత్యకారుల కుటుంబాలకు చెందినవారే. చిన్నప్పట్నుంచీ కలిసి పెరిగారు. కలిసి బతకాలనుకున్నారు. సత్యకు రాజు అంటే ప్రాణం. రాజుకు సత్యే లోకం. రాజు చేపల వేటకు వెళ్లి నెలల తరబడి రాకపోయినా అతని జ్ఞాపకాలతో బతికేస్తుంది సత్య. తనవారికోసం నిలబడే తెగువ, ధైర్యం, మంచితనం.. ఇవన్నీ రాజును తమ జాతికి తండేల్‌గా నిలబెట్టాయ్. అయితే.. చాపలవేటకు వెళ్లి సముద్రంలో ప్రాణాలు కోల్పోతున్న తనవాళ్లను చూస్తూ సత్య మనసులో కలవరం మొదలైంది. ఎలాగైనా రాజుతో చేపలవేట మాన్పించాలని ప్రయత్నిం చింది. కానీ.. రాజు మాత్రం సత్య మాట వినలేదు. బాధ్యతకోసం కట్టుబడి, తనను నమ్మకు న్నవారి కోసం వేటకు వెళ్లాడు. సత్య మనసు గాయపడింది. తన మాటను పెడచెవిన పెట్టిన రాజును మనసు లోంచి చెరిపేయాల నుకుంది. మరొకరితో పెళ్లికి సిద్ధమైంది. ఇంతలో పిడుగులాంటి వార్త. సముద్రంలో చేపలవేటకు వెళ్లిన రాజు బృందం.. అక్కడ తుఫాన్‌లో చిక్కుకొని, అందులోంచి బయట పడే ప్రయత్నంలో తమ ప్రమేయం లేకుండానే పాకిస్తాన్ సముద్ర జలాల్లోకి ప్రవేశించి పాకిస్తాన్ నేవీ అధికారులకు దొరికిపోయారు. ఈ వార్త విని మత్స్యలేశం గ్రామం విలవిలలా డింది. సత్య షాక్‌కు గురైంది. మరి పాకిస్తాన్ కరాచీ సెంట్ర ల్‌జైల్‌లో బంధీలుగా ఉన్న రాజు బృందం ఎలా బయటపడింది? సత్య వేరొకరిని పెళ్లాడిందా? శత్రుదేశంలో బంధీగా చిక్కుకున్న రాజుకోసం సత్య చేసిన ప్రయత్నాలేంటి? చివరకు సత్య, రాజుల ప్రేమకథ సుఖాంతమైం దా? దుఖాంతంగా మిగిలిపోయిందా? ఈ ప్రశ్నలకు సమాధా నమే మిగతా కథ.

విశ్లేషణ ఇది వాస్తవ సంఘటనల ఆధారంగా తీసిన కథ అని ప్రచారంలో చెప్పినా.. కొత్త కథైతే కాదు. ఒక్క లైన్‌గా చెప్పుకుంటే మణిరత్నం 'రోజా' కథా, ఈ కథ ఒక్కటే. అయితే.. కథనం, నేపథ్యం, సినారియో, క్యారెక్టరైజేషన్స్ ఇవన్నీ డిఫరెంట్. అందుకే ఓ కొత్త ప్రపంచాన్ని చూసినట్టు అనిపించింది. కుటుంబాల కోసం సముద్రంలోనే నెలల తరబడి జీవితాలు సాగించే మత్స్యకారులు. వారి రాకకోసం కళ్లలో వత్తులు పెట్టుకొ ని మరీ ఎదురుచూసే కుటుంబాలు.. ఈ నేపథ్యాల మధ్య ఓ అందమైన ప్రేమకథ.. మధ్యలో భయంకరమై కుదుపు.. దాన్నుం చి బయటపడే ప్రయత్నాలు.. మొత్తంగా ఇదే 'తండేల్' సినిమా. వాస్తవ సంఘటనలకు ఫిక్షన్ జోడించి దర్శకు డు చందూ మొండేటి సినిమాను తెరకెక్కించాడు.. హీరోహీరో యిన్ల ప్రేమ.. విరహం.. రొమాన్స్.. వీటితోపాటు తండేల్ రాజు పాత్రను పరిచయం చేసేందుకు కొన్ని మసాలా సీన్స్.. మొత్తంగా ఇదే ఫస్టాఫ్. పెద్దగా కథ లేకపోయినా.. విసుగైతే ఉండదు. ముఖ్యంగా సాయిపల్లవి, నాగచైన్య మధ్య వచ్చే ప్రేమ సన్నివేశాలు.. వారిద్దరి కెమిస్ట్రీ.. వాటిని ఓ రేంజ్‌లో ఎలివేషన్స్ ఇస్తూ దేవిశ్రీ నేపథ్య సంగీతం ఆడియన్స్‌ని కట్టిపడేస్తాయి. వీటికితోడు ప్రథమార్ధం ప్రతి పాట అద్భుతం. ఓ విధంగా ఇది దేవిశ్రీ ప్రసాద్ విశ్వరూ పం. నిజానికి ఈ కథ జనాలకు తెలుసు. తెలిసిన కథను కొత్తగా తీర్చిదిద్దటం నిజంగా కత్తి మీద సామే. అయితే చందు మొండేటి అలాంటి రిస్కు తీసుకోలేదు. ఉన్న ఎమోషన్స్ చూపించడానికి తాపత్రయపడ్డాడే తప్ప, సన్నివేశాల కల్పనలో కొత్త దారులు వెతకలేకపోయారు. అందుకే సినిమా కాస్త స్లోగా నడిచింది. సెకండాఫ్‌లో రాసుకున్న దేశభక్తి సన్నివేశాలు కూడా అంత ఉత్తేజపూరితంగా లేవు. రాజు బృందాన్ని విడిపించడానికి సాయిప ల్లవి చేసే ప్రయత్నాలు కూడా మనసులకు హత్తుకునేలా అనిపిం చవ్. అయితే.. తన జట్టులోని ఒకడ్ని కాపాడుకోడానికి పాకిస్తాన్ బోర్డర్‌లోకి రాజు దూసుకెళ్లే సినిమా మాత్రం హై ఇస్తుంది. మొత్తంగా ఫస్టాఫ్ సందడిగా.. సెకండాఫ్ కాస్త నిదానంగా సాగింది.. ఎవరెవరు ఎలా చేశారు.? తండేల్‌రాజుగా నాగచైతన్య అద్భుతంగా చేశాడు. ఆయన మేకోవరైన విధానం.. క్యారెక్టర్‌లోకి పరకాయ ప్రవేశం చేసిన తీరు వండర్. ఇందులో ఓ కొత్త నాగచైతన్యను చూడొచ్చు. ఇక సాయిపల్లవి.. ఆమె స్క్రీన్ ప్రెజన్స్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. సత్య పాత్రకు ప్రాణం పోసింది. మిగతా పాత్రధారులు కూడా పరిధిమేర రక్తికట్టించారు. ఇక దేవిశ్రీ సంగీతం ఈ సినిమాకు ప్రధాన బలం. ప్రతి పాట హిట్టే. దానికి తోడు అద్భుతమైన ఆర్ఆర్. విజువల్స్ కూడా బావున్నాయి. గీతా ఆర్ట్స్ సినిమాల క్వాలిటీ, భారీ తనం ప్రస్ఫుటం కనిపించింది. ముఖ్యంగా సముద్రంలో తుఫాన్ సీన్ల విజువల్స్ సూపర్. కెమెరా పనితనం చాలా బావుంది. సాంకేతికంగా అన్ని విధాలుగా సినిమా బాగుంది. దర్శకుడు చందూ మొండేటి స్క్రిప్ట్ విషయంలో కాస్త జాగ్రత్తగా ఉంటే ఇంకా బావుంది. ఇలాంటి కథలో ఎమోషన్సే ముఖ్యం. ఆ విషయంలో కాస్త తడబడ్డాడనే అనిపించింది. చివరిగా చెప్పొచ్చేదేంటంటే.. చిన్న చిన్న లోపాలే తప్ప సినిమా మాత్రం మంచి సినిమా.

# అరెస్ట్ వారెంట్‌పై స్పందించిన సోనూసూద్



ప్రముఖ నటుడు సోనుసూద్‌కు అరెస్ట్ వారెంట్ జారీ అయిన విషయం తెలిసిందే. మోసం కేసులో వాంగ్మూలం ఇవ్వడానికి రాకపోవడంతో పంజాబ్‌లోని లుథియానా కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ వార్త సోషల్ మీడియాలో తెగ షేర్ కావడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. తాజాగా దీనిపై పోస్ట్ పెట్టారు. "సోషల్ మీడియా వేదికగా హల్‌చల్ చేస్తున్న వార్తపై సంచలనాత్మకమైన విషయాలను స్పష్టంచేయాలి. విషయం సూటిగా చెప్పాలంటే నాకు ఎటువంటి సంబంధం లేని అంశం విషయంలో కోర్టు నన్ను సాక్షిగా పిలిచింది. మా న్యాయవాదులు కోర్టుకు సమాధానమిచ్చారు. ఫిబ్రవరి 10న దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తాను. నా ప్రమేయం లేని విషయాలను మీ అందరికీ స్పష్టంగా వివరిస్తాను. ఆ కేసుకు, నాకు ఏవిధమైన సంబంధం లేదు. దీనిపై మీడియా అనవసరంగా దృష్టి సారిస్తుంది. సెలబ్రిటీలను టార్గెట్ చేయడం బాధాకరం" అని రాసుకొచ్చారు. ఇక లుథియానాకు చెందిన న్యాయవాది రాజేశ్ ఖన్నా తనకు మోహిత్ శర్మ అనే వ్యక్తి రూ.10 లక్షలు మోసం చేశాడని కోర్టులో కేసు వేశారు. రిజికా కాయిన్ పేరుతో తనతో పెట్టుబడి పెట్టించినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో సదరు న్యాయవాది సోనూసూద్‌ను సాక్షిగా పేర్కొన్నారు. దీంతో విచారణ చేపట్టిన కోర్టు సోనూసూద్‌కు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. "సోనుసూద్‌కు పలుమార్లు సమన్లు పంపించినప్పటికీ అతను హాజరుకాలేదు. వెంటనే అతడిని అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టాలి" అని ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కేసు ఈ నెల 10న మరోసారి విచారణకు రానుంది.

# అందాల మాళవిక శర్మ

మాళవిక శర్మ అంటే తెలియని సినీ అభిమాని ఉండరు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ, తన గ్లామర్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది ఈ అమ్మడు. మాళవిక శర్మ 1999 జనవరి 26న ముంబైలో జన్మించింది. ఆమె న్యాయవాది కూడా. ఆమె రిజ్వీ లా కాలేజీ నుండి క్రిమినాలజీలో స్పెషలైజేషన్‌తో బ్యాచిలర్ ఆఫ్ లాస్ డిగ్రీని పొందింది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన మాళవిక శర్మ, ఆ తర్వాత సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. మాళవిక శర్మ ప్రధానంగా తెలుగు, తమిళ సినిమాల్లో నటించింది. ఆమె 2018 లో రవితేజతో కలిసి "నేల టిక్కెట్" చిత్రంలో నటించడం ద్వారా తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆమె "రెడ్" ,"కాఫీ విత్ కాదల్" ,'హరోం హర , భీమా వంటి చిత్రాలలో నటించింది.అయితే ఈ సినిమాలు బాక్సాఫీస్ పెద్దగా విజయాన్ని నమోదు చేయలేకపోయాయి. దీంతో మాళవిక శర్మ కెరీర్ అనుకున్నంతస్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. మాళవిక శర్మ చేతిలో పెద్దగా సినిమాలు లేకపోయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చురుకుగా ఉంటుంది.మాళవిక శర్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తన అభిమానులతో టచ్‌లో ఉంటుంది. ఇదే సమయంలో తన వ్యక్తిగత విషయాలతో పాటు, తన సినిమా విషయాలను సైతం అభిమానులతో సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంది. తన లేటెస్ట్ ఫొటోలను సైతం అభిమానులకు షేర్ చేస్తుంటుంది. తాజాగా మాళవిక శర్మ తన లేటెస్ట్ ఫొటోషూట్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది.మరోసారి తనదైన హాట్‌నెస్ అభిమానులకు కిక్ ఇచ్చింది. బ్లూ కలర్ ఔట్ ఫిట్‌లో కనిపించి అదరగొట్టింది. లోపల్ బ్రా లేకుండా షట్ ఓపెన్ చేసి మరి తన అందాలను చూపించింది. ఈ ఫొటోలపై నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. పరఫెక్ట్ ఫిగర్ అని కొందరు కామెంట్స్ చేస్తుంటే, అన్ని మాకే చూపిస్తే రేపు పెళ్లి అయిన తర్వాత నీ భర్తకు ఏం చూపిస్తావు అంటూ మరి కొందరు కామెంట్స్ చేస్తున్నారు.



# సమంత చాలా దురదుష్టవంతురాలు : శోభిత



యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం గీత ఆర్ట్స్ బ్యానరులో అల్లు అరవింద్ భారీ బడ్జెట్ తో నిర్మించిన తండేల్ సినిమా థియేటర్లలో విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. తాజాగా ఈ సినిమా గురించి అక్కినేని కొత్త కోడలు శోభిత ధూళిపాళ సామాజిక మాధ్యమం లో పోస్ట్ పెట్టింది. ఈ సినిమా కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని, థియేటర్లలో ఈ సినిమా కచ్చితంగా చూస్తానని చెప్పింది. నాగచైతన్య-సాయిపల్లవి ప్రేమకథను వెండితెరపై చూసి ఆస్వాదిస్తానని ఆ పోస్ట్ లో పేర్కొంది. ఈ సినిమా షూటింగ్ జరిగినన్ని రోజులు నాగచైతన్య తండేల్ పైనే దృష్టి పెట్టారని, ఇప్పటివరకు తాను నాగచైతన్యను గడ్డంతో చూసి విసుగెత్తిందని, ఇకనైనా గడ్డం తీయి సామీ.. నీ ముఖం దర్శనం చేసుకుంటాను అంటూ రాసుకొచ్చింది. తేండల్ చిత్రంలోని అసాధారణమైన ప్రేమ కథను అందరూ చూసేవారు తాను ఎదురుచూడని, విడుదల రోజే చూసేస్తానని చెప్పింది. అయితే ఒకనొక సందర్భంలో సమంత చాలా దురదృష్టవంతురాలు అని శోభిత చేసిన వ్యాఖ్యలు వైరలవుతున్నాయి. వివాహమై రెండు నెలలవుతోంది. కొత్త కోడలుగా అక్కినేని కుటంబంలో మంచిపేరు తెచ్చుకుంది. వివాహమైన తర్వాత ఇటీవలే తొలిసారిగా ఈ జంట బయట దర్శనమిచ్చింది. నాగచైతన్య-శోభిత చాలా సంతోషంగా ఉన్నారని దీన్నిబట్టి అర్థమవుతోందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అక్కినేని లాంటి పెద్ద కుటుబంలోకి కోడలిగా అవకాశం వస్తే సమంత చాలా దురదృష్టవంతురాలై దాన్ని పోగొట్టుకుందంటూ వ్యాఖ్యానిస్తున్నారు. ఏదేశమైనప్పటికీ శోభిత ధూళిపాళ చాలా అదృష్టవంతురాలంటున్నారు. నాలుగు రోజుల క్రితం జరిగిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అల్లు అర్జున్ హాజరు కావాల్సి ఉన్నప్పటికీ అభిమానులు భారీ స్థాయిలో వస్తే తొక్కిసలాట జరుగుతుందనే ఉద్దేశంతో ఆయన రాలేదంటున్నారు.

# నేషనల్ క్రష్ ట్యాగ్‌పై రష్మిక ఆసక్తికర వ్యాఖ్యలు

నేషనల్ క్రష్ ట్యాగ్‌ని ఉద్దేశించి తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు నటి రష్మిక. వయసుతో సంబంధం లేకుండా తాను ఇప్పుడు అందరి ప్రేమాభిమనాలు సొంతం చేసుకుంటున్నానని అన్నారు. సినీ ప్రియుల ప్రేమను అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. "2016లో నటించిన తొలి చిత్రం 'కిరిక్ పార్టీ' విడుదలైనప్పటి నుంచి నేషనల్ క్రష్ అనే టైటిల్ మొదలైంది. అంతకంటే ముందు, చదుకునే రోజుల్లో కాలేజీ మొత్తానికి నేనే క్రష్‌ని. ఆ తర్వాత కర్ణాటక క్రష్.. సినిమాల్లోకి వచ్చాక నేషనల్ క్రష్ అయ్యా. యువతతోపాటు ప్రేక్షకులందరూ నన్ను అమితంగా ఇష్టపడటం చూస్తుంటే 'నేషనల్ క్రష్' అనే దశ నుంచి ముందుకు వచ్చినట్లు ఉంది. ఇప్పుడెవరైనా ప్రేక్షకులు నన్ను కలిసి.. "ప్రతి ఒక్కరి హృదయాల్లో మీరే ఉన్నారు" అని చెబుతుంటే నాకెంతో ప్రత్యేకంగా అనిపిస్తుంది. ఇప్పుడు ప్రేక్షకుల జీవితాల్లో భాగమైపోయాననిపిస్తుంది" అని రష్మిక ఆనందం వ్యక్తం చేశారు. రష్మిక ప్రస్తుతం 'ఛావా' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. శంభాజీ మహరాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన సతీమణి యేసుబాయి పాత్రలో రష్మిక నటించారు. ఫిబ్రవరి 14న ఇది విడుదల కానుంది. ఈ సినిమాలో యాక్ట్ చేయడం గురించి రష్మిక మాట్లాడారు.





టాలీవుడ్ యంగ్ హీరోయిన్ లావణ్య త్రిపాఠి 'అందాల రాక్షసి' సినిమాతో ఇండస్ట్రీకి పరిచయం అయింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ క్రమంలోనే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించింది. ఇక వీరిద్దరు కొద్ది కాలంపాటు సీక్రెట్‌గా లవ్ చేసుకుని పెద్దలను ఒప్పించి 2023లో ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్నారు. అయితే పెళ్లి జరిగినప్పటి నుంచి వరుణ్ తేజ్ వరుస చిత్రాలు చేస్తూ ఫుల్ ఫామ్‌లో ఉన్నారు. కానీ లావణ్య మాత్రం సినిమాలకు దూరం అయింది. ఇంట్లోనే ఉంటూ కుటుంబ బాధ్యతలు తీసుకుంది. ఇక పెళ్లి తర్వాత ఈ అమ్మడు 'మిస్ ఫర్‌ఫెక్ట్' వెబ్ సిరీస్ చేసింది. కానీ ఎలాంటి కొత్త సినిమాను ప్రకటించలేదు. ఈ నేపథ్యంలోనే మెగా ఫ్యామిలీ ఆమెకు కండీషన్స్ పెట్టినట్లు పలు వార్తలు వైరల్ అయిన విషయం తెలిసిందే. కానీ వరుణ్ మాత్రం అవన్నీ పుకార్లేనని కొట్టి పారేసి తన కోసం కొత్త కథలు వెతికే

# చాలా సంతోషంగా ఉంది

పనిలో పడినట్లు వెల్లడించారు. ఇక ఇటీవల ఆమె 'సతీ లీలావతి' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా షేర్ చేశారు. అంతేకాకుండా ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు కూడా పూర్తి అయ్యాయి. కానీ షూటింగ్ గురించి మాత్రం లావణ్య వెల్లడించలేదు. దీంతో అంతా ఆమె అసలు సినిమాల్లోకి రీఎంట్రీ ఇస్తుందా లేదా టైటిల్ పోస్టర్‌తోను సరిపెడుతుందా అనే అనుమానంలో ఉన్నారు. ఈ క్రమంలో.. తాజాగా, లావణ్య త్రిపాఠి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా శుభవార్త ప్రకటించింది. 'సతీ లీలావతి' షూటింగ్ స్టార్ట్ అయినట్లు వెల్లడించింది. "సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది" అనే క్యాప్షన్ జత చేసింది. షూటింగ్ సెట్ నుంచి ఫొటోను కూడా షేర్ చేసింది. అది చూసిన మెగా అభిమానులు ఖుషీ అవుతున్నారు.

Printed, Published and Owned by **Adula Thirupathi**, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO : **TELTEL/2023/87657**